సాక్షి 24|7

వైఎస్‌ఆర్ జిల్లా

శుక్రవారం 5-1-2018

పట్టుదల+ప్రణాళిక=విజయం



సాక్షి అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంపీపీ విజయప్రతాప్‌రెడ్డి

11లో ▶

బతుకు బుగ్గి



ఏడాది కాలంగా చిమ్మ చీకట్లో, ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ విషపురుగుల నడుమ జీవనం సాగిస్తూ వచ్చిన పేదల బతుకులు బుగ్గి అయ్యాయి. నిరుపేదలైన వారు కష్టాలు పడి నిర్మించుకున్న ఇళ్లు కాలి బూడిదయ్యాయి. గురువారం రాత్రి 7 గంటల సమయంలో జరిగిన భారీ అగ్ని ప్రమాదంతో నిలువ నీడలేకుండా గూళ్లు చెదిరిపోయాయి.

ఈ ప్రాంతంలో ఉన్న గుడిసెలు	కాలిపోయినవి	నిరాశ్రయులు	నష్టం
3270	2000	6000 మంది	రూ.60 లక్షలు

2లో ▲

రాష్ట్రంలో రౌడీ పాలన



నోటికి నల్లరిబ్బన్లతో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్యే అంజద్‌బాషా

2లో ▶

ప్రజాస్వామ్యంపై గౌరవం లేని ముఖ్యమంత్రి 6లో ▶

వరద చరిత్రహీనుడిగా మిగిలిపోతాడు 6లో ▶

ఉపాధి పోరు



ఫుట్‌పాత్‌పై నిద్రించి స్టేడియం వద్దకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థి



ఫుట్‌పాత్‌పైనే నిద్రిస్తున్న అభ్యర్థి

కడప కల్చరల్ : పేదరికంలోని తమ పెద్దలు రక్తమాంసాలను పెట్టుబడిగా పెట్టి చదివిస్తే కనుచూపుమేరలో ఎక్కడా ఉద్యోగం కనిపించడం లేదని వారు ఆవేదన చెందారు. ఈ దశలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఆశాకిరణమై కనిపించింది. సర్వశక్తులు కూడదీసుకుని బతుకు పోరాటానికి సిద్ధమై సర్టిఫికెట్లతో ఒకరోజు ముందే కడప

- మిగతా 2లో ▶

ఉరకలేస్తూ.. పరుగులు తీస్తూ.. 16లో ▶

నిలదీత.. నిరసన

10లో ▶



మదూరులో జన్మభూమి గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

ఉపాధి పోరు

▶ మొదటిపేజీ తరువాయి

నగరానికి చేరుకున్నారు. తెల్లవారాక సెలెక్షన్లు ఉన్నాయి. లాడ్జీలన్నీ రద్దీగా మారాయి. దీంతో ఆ యువకులు ఫుట్‌పాత్‌లను ఆశ్రయించారు. తీవ్రమైన చలి, దోమలు కుడుతున్నా లెక్కచేయలేదు. ఎలాగోలా రాత్రి నిద్ర అయిందనిపించుకున్నారు. మరికొందరు ఎక్కడ జానెడు ఖాళీ స్థలం లభిస్తే అక్కడ కునుకు తీశారు. సూర్యుడు రాకముందే భయంతో రిక్రూట్‌మెంట్ జరిగే ప్రాంతానికి చేరుకున్నారు. స్నానం మాట అటుంచితే దొరికిన చోట ఓ గ్లాసు నీళ్లతో ముఖాన్ని కడుకున్నామనిపించారు. టిఫెన్ సెంటర్ల వద్ద రద్దీని గమనించి కొంతమంది ఖాళీ కడుపుతో అయితే హుషారుగా ఉంటుందని ర్యాలీలో పాల్గొన్నారు. మరికొందరు రెండు అరటిపండ్లు తిని టిఫెన్ ముగించామనిపించారు. గ్రామసీమల్లో తల్లిదండ్రుల ఆలన పాలనలో అమాయకంగా, ఆనందంగా విద్యార్థి జీవితం గడిపిన ఆ యువకులు నేడు జీవన పోరాటానికి దిగారు. అటు దేశ రక్షణలో భాగస్వామ్యం లభిస్తుందని, ఇటు తమ కుటుంబం పేదరికం నుంచి తేరుకుంటుందని ఆశలు పెంచుకున్నారు. అనుకున్నది సాధిస్తామన్న ధీమాతో 'హోంగే కామ్‌యాబ్' అనుకుంటూ ఉద్యోగ సాధనకు వెళ్లారు.

వరద ఆక్రోశం

- పోలీసులతో వైఎస్సార్‌సీపీ నాయకులను గెంటించే ప్రయత్నం



వైఎస్సార్‌సీపీ నాయకులపై వరద వేలు చూపిస్తూ ఆక్రోశంగా మాట్లాడుతున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్ : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు పేదలకు ఉచితంగా ఇళ్లు కట్టివ్వాలని మంత్రి ఆదినారాయణరెడ్డిని ప్రశ్నిస్తుంటే పక్కనే ఉన్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నంద్యాల వరదరాజులరెడ్డి తన ఆక్రోశాన్ని వెళ్లగక్కారు. ఒకానొక దశలో వైఎస్సార్‌సీపీ నాయకులతో వాగ్వాదానికి దిగారు. పట్టణంలోని 10, 11 వార్డులకు సంబంధించి గురువారం జరిగిన జన్మభూమి సభలో వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రశ్నల వర్షం కురిపించడంతో టీడీపీ నాయకులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు. వేదికపై ఉన్న టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ నేతలను పోలీసులు బయటికి తీసుకెళ్లాలని కేకలు వేశారు. దీంతో సభ వేదిక వద్ద ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ మేనిఫెస్టోలో ఎక్కడా ప్రజలకు ఉచితంగా ఇళ్లు కట్టిస్తామని చెప్పలేదని వరదరాజులరెడ్డి మైకు తీసుకుని చెప్పారు. సమావేశాన్ని జరగనీయకుండా వైఎస్సార్‌సీపీ నాయకులు వచ్చారని అన్నారు. వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు షేక్షావలి పేదల నుంచి డబ్బు తీసుకోకుండా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని గట్టిగా పట్టుబట్టడంతో అతన్ని త్రీటౌన్ ఎస్ఐ, పోలీసులు లాక్కెళ్లే ప్రయత్నం చేశారు. ఇంతలో వైఎస్సార్‌సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి, నాయకులు బంగారురెడ్డి, ఆయిల్‌మిల్ ఖాజా, పోసా భాస్కర్, జన్మభూమిలో ప్రజల సమస్యలను పరిష్కరించుకునేందుకే అన్నారని, ఇప్పుడు ఎందుకు మమ్మల్ని బయటికి తీసుకెళతారని ప్రశ్నించారు. దీంతో పోలీసులు వారిని వదిలేశారు. మాజీ కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికావని వాగ్వాదానికి దిగారు.

బతుకు బుగ్గి

- గురుకుల పాఠశాల సమీపంలో భారీ అగ్ని ప్రమాదం
- రెండు వేలకు పైగా గుడిసెలు దగ్ధం
- 9 ఫైర్ ఇంజిన్‌లతో మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది





మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది, గుడిసెలు కాలిపోవడంతో కొద్దిపాటి సామగ్రితో వెళ్తున్న మహిళ

బద్వేలు అర్బన్ :

స్థానిక నెల్లూరు రోడ్డులో గురుకుల పాఠశాల వెనుక భాగంలోని సర్వే నంబర్ 811లో ఉన్న సుమారు 15 ఎకరాల ప్రభుత్వ భూమిలో పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వేలాది మంది ప్రజలు ఏడాది క్రితం సుమారు మూడువేల పైచిలుకు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు.గురువారం రాత్రి 7 గంటల సమయంలో దక్షిణం వైపు ఉన్న ఓ గుడిసెలో వంట చేస్తుండగా నిప్పురవ్వలు ఎగిసిపడి మంటలు చెలరేగాయి. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలు అదుపు చేస్తుండగానే గాలులు భారీగా వీచి చుట్టుపక్కల ప్రాంతాలకు మంటలు వ్యాపించాయి. ఉన్న ఒక్కగానొక్క ఫైర్ ఇంజిన్‌తో మంటలు అదుపు చేయడం కష్టతరం కావడం..నీరు అయిపోవడంతో వెంటనే సిబ్బంది జిల్లా అగ్నిమాపక అధికారికి సమాచారం ఇచ్చారు. ఆయన ఇతర ప్రాంతాల నుంచి ఫైర్ ఇంజిన్‌లను రప్పించారు.

అదుపులోకిరాని మంటలు

భారీగా గాలులు వీస్తుండడంతో పాటు బోద, ప్లాస్టిక్ పట్టలతో గుడిసెలు వేసి ఉండడంతో మంటలు అదుపులోకి రావడం లేదు. బద్వేలు, కడప, మైదుకూరు, ప్రొద్దుటూరు, పోరుమామిళ్ల, మర్రిపాడు అగ్నిమాపక కేంద్రాల నుంచి ఫైర్‌ఇంజిన్లు వచ్చాయి. మంటలను అదుపు చేయడానికి సిబ్బంది శ్రమిస్తున్నారు.

రూ.60లక్షలు ఆస్తినష్టం

దాదాపు రెండువేల పైచిలుకు గుడిసెలు కాలిపోవడంతో చాలా మంది పేదలు కట్టుబట్టలతో బయటకు వచ్చేశారు. మంటలు వ్యాపించిన కొద్ది సేపటికి కొన్ని చోట్ల గ్యాస్‌సిలిండర్లు పేలడంతో ప్రజలు ధైర్యంగా లోపలికి వెళ్లి తమ సామాన్లు తెచ్చుకునేందుకు కూడా సాహసం చేయలేదు. ఇళ్లల్లోని బియ్యం, బట్టలు, సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.60లక్షలు ఆస్థినష్టం వాటిల్లి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

సహాయక చర్యల్లో పోలీసు, రెవెన్యూ యంత్రాంగం

అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలుసుకున్న పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మైదుకూరు డీఎస్పీతో పాటు బద్వేలు, పోరుమామిళ్ల, మైదుకూరు సీఐ, ఎస్ఐలు, గోపవరం, బద్వేలు తహసీల్దారులు ఘటనా స్థలంలో ఉండి ప్రజలను అప్రమత్తం చేస్తూ సహాయక చర్యలు చేపట్టారు. పేదలకు భోజన ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు ఘటనా స్థలాన్ని పరిశీలించి మంటలు ఆర్పే చర్యలను పర్యవేక్షించారు.



నిరాశ్రయులైన పేదరాలు

రాష్ట్రంలో రౌడీ పాలన

- ప్రజాస్వామ్యాన్ని పరిహసించిన సీఎం చంద్రబాబు
- పార్లమెంటు సభ్యుడి మైక్ లాక్కోవడం విచారకరం
- సీఎం తీరుకు వైఎస్సార్ సీపీ నేతల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్‌రెడ్డి, అంజద్ బాషా , కడప పార్లమెంటు అధ్యక్షుడు సురేష్‌బాబు తదితరులు

కడప అగ్రికల్చర్ : రాష్ట్రంలో రౌడీల పాలన కొనసాగుతోందని, ఎవరు ఏం మాట్లాడినా ఎదురుదాడి చేయడం, భౌతిక దాడులకు దిగడం నిత్యకృత్యమైందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం పులివెందుల జన్మభూమి కార్యక్రమంలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవహరించిన తీరును ఎండగడుతూ బుధవారం కడప నగరంలోని వన్‌టౌన్ వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యేలు రవీంద్రనాథరెడ్డి, అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ముఖాలకు కళ్లరిబ్బను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో రౌడీల పాలన సాగిస్తున్నారని, నిజంగా ప్రజాస్వామ్య పాలన సాగడంలేదన్నారు. ఏ అంశం మీదనైనా సరే చర్చిస్తామంటే వారిపై భౌతికదాడులకు, ఎదురుదాడికి దిగడం నిత్యకృత్యమైందన్నారు. బుధవారం పులివెందులలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు గ్రామ సభలో కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతున్న సందర్భంలో మైకు లాక్కోవడం ప్రజాస్వామ్యమా? అని ప్రశ్నిస్తున్నామన్నారు. పులివెందులలో రౌడీరాజ్యం సాగుతుండేదని, దాన్ని రూపుమాపానని ముఖ్యమంత్రి ఆ ప్రాంత ప్రజలను అవమానపరిచే విధంగా మాట్లాడారని ఆరోపించారు. మరి రౌడీయిజాన్ని రౌడీషీటర్ విజయభాస్కరరెడ్డిని దగ్గర కూర్చోబెట్టుకుని ఎలా సభ నిర్వహించారని సీఎంను అడుగుతున్నామన్నారు. పులివెందులలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తండ్రి రాజారెడ్డిని హత్య చేసిన వారు కళ్ల ముందే ఆనాడు తిరిగినా ఎలాంటి హాని చేయకుండా వదలిపెట్టిన మహానుభావుని గడ్డమీద అసత్యాలు మాట్లాడడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి కేవలం దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ప్రాజెక్టుల కోసం చేసిన తపనను వివరించారని, టీడీపీనిగానీ, ఆ పార్టీ నేతలనుగానీ విమర్శించలేదన్నారు. అటువంటి దానికి ఎంపీ నుంచి మైకు లాక్కోవడం తగునా అని ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడుకు బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగడంలేదని, బాబు హిట్లర్ మాదిరి పాలన సాగిస్తున్నారని దుయ్యబట్టారు. ఒక్క పులివెందులలోనే కాదని, రాష్ట్రమంతటా ధౌర్జన్యకర పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులకు వేదికపై స్థానం కల్పించి సమస్యలపై మాట్లాడించడం సంప్రదాయమన్నారు. కానీ అలా కాకుండా ఎలాంటి పదవులులేని వారిని కూర్చోబెట్టి సభ నిర్వహించడం దారుణమన్నారు. సమస్యలపై ఎక్కడ కూడా ఇతరులను మాట్లాడకుండా దౌర్జన్యాలకు టీడీపీ నాయకులకు పాల్పడటం అలవాటు చేసుకున్నారన్నారు. ఈ పరిస్థితి అసెంబ్లీ కూడా కొనసాగిస్తున్నారని తెలిపారు. ఎందుకంటే బయటకి ఒక్క చానల్ మాత్రమే ప్రసారం చేస్తుంది కాబట్టి ప్రజలకు ఏ మాత్రం తెలియడం లేదన్నారు. ఎంపీ అవినాష్‌రెడ్డి ప్రజాప్రతినిధి అని అటువంటి నాయకుడు చెప్పే విషయాలను విని వివరణ ఇవ్వాలేగాని, మాట్లాడద్దొంటూ సభలో మైకు లాక్కోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నామన్నారు. ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని, సీఎంను బంగాళాఖాతంలో కలిపే రోజు దగ్గరలోనే ఉందని దుమ్మెత్తిపోశారు. కడప ఎమ్మెల్యే అంజద్‌బాషా మాట్లాడుతూ కడప పార్లమెంటు నియోజకవర్గంలోని ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధి అని, అటువంటి నాయకుడు పులివెందుల జన్మభూమి సభలో పాల్గొని మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టి 90 శాతం పనులు పూర్తి చేయడం వల్లనే నేడు పులివెందులకు, జిల్లాలోని ఇతర ప్రాంత ప్రాజెక్టులకు నీళ్లు వచ్చాయని చెప్పారని, సీఎం చంద్రబాబునుగానీ, అతని అనుచరులపైగానీ విమర్శలు చేయలేదన్నారు. అటువంటిదానికి ఎంపీ చేతిలోని మైకును లాక్కోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నామన్నారు. ఇది మా పార్టీ కార్యక్రమం అంటున్న ముఖ్యమంత్రి ఇందుకోసం ప్రజాధనాన్ని ఎలా ఖర్చు చేస్తారని అడుగుతున్నామన్నారు. మీ పార్టీ కార్యక్రమమైతే పార్టీ కార్యాలయాల్లోనే చేసుకోవాలేగాని, ప్రజల మధ్యన ఎందుకు నిర్వహిస్తున్నామన్నారు. మీ చినబాబు పెళ్లి కార్యక్రమమో, మనవడి పుట్టిన రోజు వేడుకో అయితే ఇంట్లో చేసుకోవచ్చన్నారు. కానీ ప్రజా ధనంతో నిర్వహించే జన్మభూమి కార్యక్రమాన్ని అపహాస్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. పక్షులకు గింజలను విదిలించిన విధంగా నాలుగు రూకలు విదిల్చి అన్నీ అరకొర పనులు చేసి ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నామని చెప్పుకోవడానికి సీఎంకు సిగ్గుగా లేదా? అని ప్రశ్నిస్తున్నామన్నారు.జిల్లా పరిషత్ చైర్మన్‌ను కూడా అవమానించారని ఆరోపించారు.కలెక్టర్ కూడా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చేతిలోని మైకు లాక్కోవడానికి ప్రయత్నించారని, దీనిపై పార్లమెంటు ప్రివిలేజ్ కమిటీకి పిర్యాదు చేస్తున్నారని తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు నిత్యానందరెడ్డి, పులి సునీల్‌కుమార్, షఫీ, బోలా పద్మావతి, టీపీ వెంకట సుబ్బమ్మ, బంగారు నాగయ్య, చైతన్య పాల్గొన్నారు.

వైద్య విద్యార్థి ఆత్మహత్య



మనీష్‌కుమార్‌రెడ్డి(ఫైల్)

సంబేపల్లె : సంబేపల్లె మండల పరిధిలోని దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెకు చెందిన రెడ్డిమల్లు మనీష్‌కుమార్‌రెడ్డి(22) అనే వైద్య విద్యార్థి మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. బంధువుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఆవులవాండ్లపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి, నిర్మల దంపతుల కుమారుడైన మనీష్‌రెడ్డిని భాస్కర్‌రెడ్డి అన్న గంగిరెడ్డి చిన్న వయస్సులోనే దత్తత తీసుకున్నాడు. అతను పాండిచ్చేరిలోని ఎంజీఎం కళాశాలలో వైద్య విద్య నాలుగో సంవత్సరం చదువుతున్నాడు. కళాశాలలో జరిగిన చిన్న సమస్యతో గత రెండు రోజులుగా తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి మనీష్‌రెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలియగానే కుటుంబ సభ్యులు గురువారం ఉదయం హుటాహుటిన పాండిచ్చేరికి బయలుదేరి వెళ్లారు. రెండు కుటుంబాలకు కలిపి మనీష్‌రెడ్డి ఒక్కడే వారసుడు కావడంతో వారి కుటుంబాలలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ట్రాక్టర్ బోల్తా - యువకుడు మృతి



ప్రమాదంలో మృతిచెందిన లక్షుమయ్య

మైదుకూరు టౌన్ : మైదుకూరు మండలం టి.కొత్తపల్లెకు వెళ్లే మార్గంలో ప్రకాశ్‌నగర్ వద్ద గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో కైపు లక్షుమయ్య(20) అనే యువకుడు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. ప్రకాశ్‌నగర్‌కు చెందిన లక్షుమయ్య అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను బాడుగకు తీసుకొని వెళ్లి తన పొలంలో పనులు చేయించుకున్నాడు. పనులు ముగించుకొని తిరిగి ఇంటికి వెళుతుండగా ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న బావిలో పడింది. ఈ ప్రమాదంలో లక్షుమయ్య అక్కడికక్కడే మృతి చెందగా ట్రాక్టర్ డ్రైవర్ కైపు కాశీరాం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. మైదుకూరు ఎస్ఐ రామకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

స్టేట్ బ్యాంకులో అగ్నిప్రమాదం

- రూ. 60 వేలు ఆస్తి నష్టం

బ్లూ కోల్ట్ సిబ్బంది అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం



కాలిపోయిన సామగ్రి

కడప అర్బన్ : కడప నగరంలోని ఎర్రముక్కపల్లె స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో గురువారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రూ.60వేలు విలువ గల కంప్యూటర్, ఇతర సామగ్రి దగ్ధమయ్యాయి. అదే సమయంలో అటువైపుగా వెళుతున్న బ్లూకోల్ట్ కానిస్టేబుల్ రఫీ, హోంగార్డు రమణయ్యలు గమనించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను సకాలంలో ఆర్పివేశారు. వీరిని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ అధికారులు, సిబ్బంది అభినందించారు.

విద్యుదాఘాతంతో వాచ్‌మన్‌కు తీవ్ర గాయాలు



తీవ్రంగా గాయపడ్డ పుష్పరాజు

చక్రాయపేట : చక్రాయపేట విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నైట్ వాచ్‌మన్‌గా పనిచేస్తున్న పుష్పరాజుకు 11 కేవీ విద్యుత్ లైన్ తగులుకొని తీవ్ర గాయాలయ్యాయి. వేంపల్లెకు చెందిన దర్బార్ అనే రైతు కొండవాండ్లపల్లె సమీపంలో తన పొలంలో వ్యవసాయ నిమిత్తం విద్యుత్ మరమ్మతులు చేయించుకునేందుకు లైన్‌మన్ ఎవరూ అందుబాటులో లేకపోవడంతో నైట్ వాచ్‌మన్‌ను తీసుకెళ్లాడు. గండి ఫీడర్‌కు ఎల్‌సీ ఇవ్వగా.. దాని పక్కనే ఉన్న చక్రాయపేట ఫీడర్‌లో విద్యుత్ సరఫరా ఉండింది. ప్రమాదవశాత్తు పుష్పరాజు చేయి లైన్‌కు తగలి కాలిపోయింది. గాయపడిన పుష్పరాజును వెంటనే వేంపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కడప రిమ్స్‌కు తీసుకెళ్లినట్లు కుటుంబీకులు తెలిపారు.

సాక్షర భారత్‌కు మంగళం

కమలాపురం:

- ఆందోళనలో ఎంసీఓలు, వీసీఓలు
- ప్రత్యామ్నాయ అవకాశాలు చూపాలని వేడుకోలు
- ప్రభుత్వం స్పందించకపోతే పోరుబాటే శరణ్యమంటున్న కో ఆర్డినేటర్లు



ఇటీవల జరిగిన సాక్షర భారత్ పరీక్షలను తనిఖీ చేస్తున్న స్టేట్ డైరెక్టర్ అమ్మాజీ రావు(ఫైల్)

ఉన్న ఉద్యోగాలు ఊడిపోయాయి.. సర్కారీ కొలువులకు దరఖాస్తు చేసుకుందామంటే వయో పరిమితి కూడా దాటి పోయింది. ప్రైవేట్ రంగంలో ప్రయత్నిద్దామనుకుంటే గొడ్డు చాకిరీ తప్ప సరైన గుర్తింపు ఉండదు. ప్రస్తుతం సాక్షర భారత్ సిబ్బంది దీన పరిస్థితి ఇది. 2010 ఆగస్టు 1వ తేదీ ప్రారంభమైన సాక్షర భారత్ ప్రాజెక్టు 2017 డిసెంబర్‌తో ముగిసింది. ప్రభుత్వం సాక్షర భారత్‌కు మంగళం పాడడంతో ఈ ప్రాజెక్టులో పని చేసే మండల కో ఆర్డినేటర్లు, గ్రామ కో ఆర్డినేటర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కనీసం కాంట్రాక్టు ప్రాతిపదికన పంచాయతీ కార్యదర్శులుగానో.. లేక కార్యాలయ సబార్డినేటర్లుగానో అవకాశం కల్పించాలని వారు కోరుతున్నారు.

గ్రామాల్లో సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పదేళ్ల క్రితం ప్రారంభించిన సాక్షర భారత్ కార్యక్రమానికి ప్రభుత్వం మంగళం పలికింది. ఫలితంగా ఇందులో పని చేసిన మండల కో ఆర్డినేటర్లు, గ్రామ కోఆ ర్డినేటర్ల ఉద్యోగాలు ఊడినట్టే. గతంలో వీరు నిర్వహించిన విధులకు సంబంధించి రు.2.76కోట్ల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. 8 ఏళ్లుగా ఈ ప్రాజెక్టులో పని చేసిన అభ్యర్థులకు వయో పరిమితి దాటి ఇక ప్రభుత్వ ఉద్యోగాలకు సైతం దరఖాస్తు చేసుకునేందుకు వీలు లేకుండా పోయింది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీరికి వయోజనులకు విద్య నేర్పించడం కంటే ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేయడమే సరిపోయింది. అన్ని రకాలుగా వీరిని వాడుకున్న ప్రభుత్వం ఇప్పుడు వీరిని వీధిన పడేసింది. బాబు వస్తే జాబు వచ్చే మాట దేవుడెరుగు. ఉన్న పోస్టులు పోయాయి. దీంతో జిల్లాలోని కో ఆర్డినేటర్లు ప్రభుత్వం పై పోరాటం చేసేందుకు సన్నద్ధమవుతున్నారు.

జిల్లాలో సాక్షర భారత్ కేంద్రాల సంఖ్య:	1578
జిల్లాలో మండల కోఆర్డినేటర్ల సంఖ్య:	50
గ్రామ కో ఆర్డినేటర్ల సంఖ్య	1578
మండల కో ఆర్డినేటర్లకు వేతనం:	రు.6వేలు
గ్రామ కో ఆర్డినేటర్లకు వేతనం	రు.2వేలు
8 నెలలుగా వేతన బకాయిలు:	రు.2.76 కోట్లు

పంచాయతీ కార్యదర్శులుగా నియమించండి



ప్రభుత్వ సేవలు అందించడంలో తమ పాత్ర కీలకం. ప్రభుత్వ పనులన్నీ చేశాం. సాక్షర భారత్ ప్రాజెక్టు ముగియడంతో మా పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. పంచాయతీ కార్యదర్శుల పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. ఆ పోస్టులను మాతో భర్తీ చేయాలి. అలాగే సాక్షర భారత్ సిబ్బందికి రావాల్సిన వేతనాలు తక్షణం విడుదల చేయాలి.

–అశోక్ కుమార్‌రెడ్డి, మండల కో ఆర్డినేటర్, కమలాపురం.

అసిస్టెంట్లుగా నియమించండి



గత ఎనిమిదేళ్లుగా సాక్షర భారత్‌లో పని చేస్తున్నాం, వీఆర్‌ఓలకు అసిస్టెంట్లుగా వీఆర్ఏలు ఉన్నట్లే మమ్మల్ని పంచాయతీ కార్యదర్శులకు అసిస్టెంట్లుగా నియమించాలి.

–రాజమణి, వీసీఓ, చదిపిరాళ్ల.

ప్రాజెక్టు గడువు పెంచాలి



గత 8 ఏళ్లుగా సాక్షర భారత్‌లోనే పని చేస్తున్నాం. ప్రాజెక్టు గడువు ముగిసింది. మరో మూడేళ్లు ప్రాజెక్టు గడువు పెంచాలి. పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి.

–ప్రసాద్, వీసీఓ, కొండాయపల్లె.

ఏసీబీకి చిక్కిన సర్వేయర్

రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు



సర్వేయర్ గదిలో రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

రైల్వేకోడూరు అర్బన్: రైల్వేకోడూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్న సర్వేయర్ శ్రీరాములు గురువారం లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. వివరాలిలా ఉన్నాయి.రైల్వేకోడూరు మండలం చియ్యవరం పంచాయతీ జంగిటివారిపల్లి గ్రామానికి చెందిన సుబ్బనరసమ్మ తన 3 ఎకరాల 50 సెంట్ల భుమికి హద్దులు చూపమని 2015 సంవత్సరంలో దరఖాస్తు చేసుకుని అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉంది. తిరిగి 2017లో కూడా దరఖాస్తు చేసుకొని సర్వేయర్‌ను ఆశ్రయించడంతో పక్కపొలాలవారికి నోటీసులు ఇచ్చి సర్వే నిర్వహించారు. అయితే సర్వే మ్యాప్ ఇవ్వడానికి పది వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో బాధితురాలి బంధువు రమేష్ కడప ఏసీబీ అధికారులను సంప్రదించాడు. దీంతో కడప ఏసీబీ డీఎస్పీ నాగరాజు ఆధ్వర్యంలో సీఐలు రామచంద్ర, సుధాకర్‌రెడ్డి లు గురువారం సాయంత్రం 6.30 గంటల సమయంలో తహసీల్దార్ కార్యాలయంలో దాడులు నిర్వహించి మండల సర్వేయర్ శ్రీరాములు పది వేల రూపాయలు లంచం తీసుకొంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం అడిగితే 9440446191 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ఏసీబీ డీఎస్పీ కోరారు.

ప్రమాదంలో స్కూటరిస్టులకు తీవ్ర గాయాలు



ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రుడు

ముద్దనూరు : ముద్దనూరు–తాడిపత్రి రహదారిలో మండలంలోని మంగపట్నం పాత రైల్వే గేటు సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు అనంతపురం పట్టణానికి చెందిన సుబ్రమ్మణ్యం, సురేంద్రలు కడపకు వచ్చి బైక్‌లో అనంతపురానికి తిరుగు ప్రయాణంలో మంగపట్నం పాత రైల్వేగేటు సమీపంలో బైక్ ప్రమాదానికి గురైంది. ఇద్దరికి తీవ్రగాయాలవడంతో 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇతర వివరాలు అందాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



కడప అర్బన్ : కడప నగర శివార్లలోని రిమ్స్ రోడ్డులో గుర్తు తెలియని వ్యక్తి గురువారం మృతి చెందాడు. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న అతన్ని అటుగా వెళుతున్న వారు రిమ్స్‌కు తరలించారు. రిమ్స్ క్యాజువాలిటీలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రిమ్స్ ఆర్ఎంఓ డాక్టర్ జంగం వెంకట శివ, రిమ్స్ పోలీసు స్టేషన్ ఎస్ఐ కుళ్లాయప్పలు తమ సిబ్బందితో మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం మార్చురీకి తరలించారు. ఎవరైనా ఆ వ్యక్తికి సంబంధించిన వారు ఉంటే సంప్రదించాలని కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

రాయచోటి టౌన్ : రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులోని చౌడమ్మ గుడి సమీపంలో గురువారం నాగభూషణం (35) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గాలివీడుకు చెందిన నాగభూషణం చిన్నమండెం మండలం చిన్నన ర్సుపల్లెలో వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. జీవనోపాధి కోసం మూడేళ్ల క్రితం భార్యా భర్తలు కువైట్‌కు వెళ్లారు. ఈ నేపథ్యంలో నాగభూషణం మూడు నెలల క్రితం స్వగ్రామానికి వచ్చాడు. ఈ క్రమంలో ఇంటిలో తల్లితో ఏదో విషయమై గొడవ పడ్డాడు. దీంతో రాత్రి ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని గాలివీడుకు తీసుకెళ్లి దహన సంస్కారాలు చేసేందుకు బంధువులు యత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయమై ఎస్ఐ రమేష్‌బాబను వివరణ కోరగా తమకు విషయం తెలిసిందని విచారణ చేస్తున్నామన్నారు.

విషద్రావణం తాగి..

వేంపల్లె : వేంపల్లె పట్టణం శ్రీరామ్‌నగర్‌లో నివాసముంటున్న డేరంగుల సుబ్బమ్మ(72) గురువారం విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకుంది. ఆమె విష ద్రావణం తాగి ఉండటాన్ని గమనించిన బంధువులు వేంపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సుబ్బమ్మ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వేంపల్లె పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవిష్యం

మేషం: పనుల్లో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. కొన్ని సమస్యలు చికాకు పరుస్తాయి. బంధువిరోధాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశానిస్పృహలు.

వృషభం: మిత్రులు, బంధువులు ఒత్తిడులు పెంచుతారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహమే.



మిథునం: సంఘంలో విశేష ఆదరణ. యత్నకార్యసిద్ధి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల మార్పులు.

కర్కాటకం: ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు నత్తనడకనే సాగుతాయి.

సింహం: ప్రత్యర్థులు మిత్రులుగా మారతారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దైవ దర్శనాలు. వృత్తి, వ్యాపారాలు ఉత్సాహవంతంగా ఉంటుంది.

కన్య: రుణాలు చేస్తారు. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు. ప్రయాణాలలో ఆటంకాలు. సోదరుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో సమస్యలు ఎదుర్కొంటారు.

తుల: ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. మీ సత్తా చాటుకుంటారు. వస్తులాభాలు. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

వృశ్చికం: కొన్ని సమస్యలు పరిష్కారం. శుభవార్తలు. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

ధనుస్సు: పనులు కాస్త మందగిస్తాయి. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

మకరం: దూరప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు ఎదుర్కొంటారు. బంధువుల నుంచి ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళంగా ఉంటుంది.

కుంభం: ప్రముఖుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. అప్రయత్న కార్యసిద్ధి. ఇంటర్వ్యూలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు వేస్తారు.

మీనం: యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. నూతన విద్యావకాశాలు. ఆహ్వానాలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

– సింహంభట్ల సుబ్బారావు

17 నుంచి కడప రాయుడి బ్రహ్మోత్సవాలు

కడప కల్చరల్ :

తిరుమల తొలి గడప దేవుని కడప శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ఈనెల 17 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు టీటీడీ ప్రజా సంబంధాల అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా 17న సాయంత్రం అంకురార్పణ నిర్వహించనున్నట్లు తెలిపారు. 18న ఉదయం ధ్వజారోహణం, రాత్రి చంద్రప్రభ వాహన సేవలు నిర్వహిస్తామన్నారు. 19న ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి పెద్ద శేష వాహనం ఉంటాయన్నారు. 20న ఉదయం చిన్నశేష వాహనం, రాత్రి సింహ వాహనం, 21న ఉదయం కల్పవృక్ష వాహనం, రాత్రి హనుమంత వాహనం నిర్వహిస్తామన్నారు. అలాగే 22న ఉదయం ముత్యపు పందిరి వాహనం, రాత్రి బ్రహ్మోత్సవాల్లో ప్రముఖమైనదిగా భావించే గరుడ వాహన సేవ ఉంటుందన్నారు. 23న ఉదయం స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవం, రాత్రి గజ వాహనం, 24న రథోత్సవం, రాత్రి ధూళి ఉత్సవం, 25న ఉదయం సర్వభూపాళ వాహనం, రాత్రి అశ్వవాహనం కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. అలాగే 26న ఉదయం వసంతోత్సవం, చక్రస్నానం, రాత్రి హంస వాహనం, అనంతరం ధ్వజారోహణం, 27న ఉదయం స్నపన తిరుమంజనం, రాత్రి పుష్పయాగం నిర్వహిస్తామని ఆయన వివరించారు. ఈ సందర్భంగా టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో కళాకారులు ప్రతిరోజు హరికథలు, సంగీత కచేరీలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు.



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి

దీక్ష తాత్కాలికంగా వాయిదా

ఎర్రగుంట్ల: ప్రొటోకాల్ విషయంలో అధికారులు చేసిన నిర్వాహకానికి నిరసనగా శుక్రవారం చేపట్టబోవు దీక్షను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు జిల్లా పరిషత్ చైర్మన్ గూడూరు రవి ఫోన్‌లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించకుండా అవమాన పరిచారంటు దానికి అధికారులు సమాధానం చెప్పాలని, లేక పోతే శుక్రవారం కడప ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని డాక్టరు బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేయడానికి నిర్ణయించామని తెలిపారు. అయితే ప్రభుత్వ అధికారులు దానికి సమాధానంగా జీఓ 520 ప్రకారం తెలియజేశారని తెలిపారు. దీంతో దీక్షను తాత్కాలికంగా విరమించినట్లు ఆయన వివరించారు.

సీనియారిటీ జాబితాను పొందుపరచాలి

కడప కోటిరెడ్డి సర్కిల్ : జిల్లాలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు తమ సీనియారిటీ జాబితాను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.కడపడీఈఓ.ఇన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని డీఈఓ పీ శైలజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరు అభ్యర్థులు తమ అభ్యంతరాలను ఈనెల 5, 6 తేదీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల్లోపు స్వీకరిస్తామన్నారు. అభ్యర్థులు సంబంధిత పత్రాలతోపాటు సర్వీసు రిజిష్టర్ తమ వెంట తీసుకు రావాలన్నారు. గడువు తర్వాత వచ్చే అభ్యంతరాలు స్వీకరించబోమని ఆమె వివరించారు.

పెరల్స్ ఖాతాదారులూ.. దరఖాస్తు చేసుకోండి

రైల్వేకోడూరు: జిల్లాలోని పెరల్స్ (పీఏసీఎల్) ఖాతాదారులందరూ చెల్లింపుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కడప జిల్లా కస్టమర్స్ ఎస్టేట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీ నగేష్‌నాయుడు గురువారం ఒక ప్రకటనలో కోరారు. చెల్లింపుల విషయమై సెబీ ఒక ప్రకటన విడుదల చేసినట్లు తెలిపారు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సెబీ ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఆ సంఘం సంతోషం వ్యక్తం చేస్తూ జిల్లాలోని పెరల్స్ ఖాతాదారులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దన్నారు. ముందుగా రూ.2,500 లు రావాల్సిన ఖాతాదారులు వారి పూర్తి వివరాలను సెబీకి తెలియపర్చిన వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఎస్ఈవీఐసీఓఎం ఎంఐటీటీఈఈపీఏసీఎల్ఆర్ఈఎఫ్‌యూ ఎండీ.కామ్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 77024 76084కు ఫోన్ చేయాలన్నారు.

సీపీఎస్‌తో ఉద్యోగుల్లో అభద్రతాభావం

జమ్మలమడుగు: ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగుల్లో అభద్రతాభావం నెలకొందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, పాలిటెక్నికల్ కాలేజిల ఉపాధ్యాయులతో గురువారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. స్థానిక వివేకానంద జూనియర్ కాలేజిలో ఎస్‌టీయూ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని రాష్ట్ర కార్యదర్శి గురుకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు తమ మద్దతును ప్రకటించాయన్నారు. నాన్ టీచింగ్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు 010 పద్దు కింద జీతాలు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో రంగేశ్వరరెడ్డి, పార్థసారథి, సంజీవరాయుడు, శివారెడ్డి, శివకుమార్, జనార్ధన్, ప్రసాద్‌బాబు, ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కత్తి నరసింహారెడ్డి

తిరుమల సమాచారం

తిరుమలలో గురువారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 18 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం:

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

శుక్రవారం ప్రత్యేక సేవ : అభిషేకం

6న విజయవాడలో రాష్ట్ర సదస్సు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఈనెల 6న విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మునెయ్య పిలుపునిచ్చారు. నగరంలోని హోచిమన్ భవన్‌లో గురువారం సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యం ఏదోక చోట దళితులపై దాడులు జరుగుతున్నా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మహారాష్ట్రలో దళితులపై హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని తెలిపారు. వీటి నిరోధానికి పాలక ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయన్నారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు వినోద్, కిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న డీహెచ్‌పీఎస్ నాయకులు

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. జమ్మూ-కశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్‌లలో చిరు జల్లులు/మంచు కురవచ్చు. కేరళ తీరం, అరుణాచల్‌ప్రదేశ్‌లలో చిరుజల్లులు కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బిహార్‌లలో దట్టమైన పొగమంచు ఆవరించవచ్చు. ఉత్తరప్రదేశ్ ఉత్తరం, బిహార్‌లలో చల్లటి వాతావరణం నెలకొని ఉంటుంది.

వైఎస్‌ఆర్ జిల్లా వాతావరణం

గరిష్టం కనిష్టం

32.2°/18.5°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.3	05.0
కోల్‌కతా	21.4	12.6
బెంగళూరు	28.3	17.0
ముంబై	30.5	16.4
చెన్నై	30.0	22.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కడప	32.2/18.5	నిజామాబాద్	30.0/14.9
ఒంగోలు	31.9/22.2	కరీంనగర్	29.6/12.5
అనంతపురం	31.8/17.1	కాకినాడ	29.4/20.0
కర్నూలు	31.5/19.7	హైదరాబాద్	29.3/16.9
మహబూబ్‌నగర్	31.3/18.9	రంగారెడ్డి	29.3/16.9
నెల్లూరు	31.1/22.8	నల్లగొండ	29.3/15.0
చిత్తూరు	31.1/19.3	ఆదిలాబాద్	28.9/07.0
తిరుపతి	31.1/19.3	విశాఖపట్నం	28.8/21.5
మెదక్	31.1/12.0	ఏలూరు	28.8/19.4
విజయవాడ	31.0/19.0	రాజమండ్రి	28.8/19.4
ఖమ్మం	30.6/14.2	తాడేపల్లిగూడెం	28.8/19.4
వరంగల్	30.2/18.0	శ్రీకాకుళం	28.0/16.0
గుంటూరు	30.2/16.0	విజయనగరం	28.0/16.0

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 హెల్త్ ప్లస్
సా.04.30 హ్యాపీ జర్నీ
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 పూజ
ఉ.09.30 దేవుడు చేసిన మనుషులు
మ.12.00 గజిని
మ.03.00 రగడ
సా.06.00 ఇష్క్



మూవీస్ నౌ
ఉ.06.30 గాడ్జిల్లా
ఉ.08.45 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్
ఉ.10.35 ద జంగిల్ బుక్
మ.03.05 రష్ అవర్ 3
రా.07.15 మినియన్స్




హెచ్‌బీవో
ఉ.04.16 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.07.01 ఇన్‌సెప్షన్
ఉ.09.21 ద టక్సెడో
మ.03.58 ద అకౌంటెంట్
రా.10.55 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.01 జింగిల్ ఆల్ ద వే
ఉ.07.25 టాయ్ యమ్ గూంగ్ 2
మ.12.13 స్పీడ్
సా.06.51 టాయ్ స్టోరీ 3
రా.09.00 ద వోల్వరిన్




మా మూవీస్
ఉ.07.00 143- ఐ మిస్ యు
ఉ.09.00 బెండు అప్పారావ్
మ.12.00 ద్రోణాచార్యస
మ.03.00 రాజుగారి గది
సా.06.00 ఎవడు



జీ సినిమా
ఉ.04.45 తేరీ మేరీ కహానీ
ఉ.08.04 సిర్ఫ్ తుమ్
ఉ.10.57 ఖతర్నాక్ ఇష్క్
సా.05.11 రివాల్వర్ రాజా
రా.08.00 హాలిడే

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు :
కడప అర్బన్- దుర్గాప్రసాద్ : 98496 52908 అగ్రికల్చర్- ప్రభాకర్‌రెడ్డి : 97053 47653, సెవెన్ రోడ్స్- ఫణి : 91775 86087, కార్పొరేషన్- కిశోర్ : 98666 38987, కల్చరల్- పవన్ : 98855 06765, స్పోర్ట్స్- నాగరాజు: 9059851188, రూరల్- విశ్వప్రసాద్: 9705347649, ఎడ్యుకేషన్ - యల్లారెడ్డి : 8008003074 కోటిరెడ్డి సర్కిల్-జయరాజ్:9010278698, వైఎస్ఆర్ సర్కిల్- కొండయ్య : 9866930982, కడప సిటీ- రామ్మోహన్‌రెడ్డి : 7013547221



నగరంలో స్వచ్ఛభారత్ ర్యాలీ

కడప కోటిరెడ్డి సర్కిల్:

ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమాల్లో పాల్గొని నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం రమణయ్య సూచించారు. గురువారం స్వచ్ఛాంధ్ర ఆరోగ్యకరం–స్వచ్ఛ భారత్ అనే అంశంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నవ్య స్వచ్ఛభారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకారాన్ని అందించాలన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని సూచించారు. అనంతరం నగరంలో చిన్నారులు ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షర్మిల, వైస్ ప్రిన్సిపల్ నరేంద్ర, డీన్ మల్లికార్జున, సి–క్యాంప్ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల చిన్నారులు

మున్సిపల్ హైస్కూలు ఆధ్వర్యంలో...

ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మల మూత్ర విసర్జనను వీడి నగరం పరిశుభ్రంగా ఉండేందుకు తమవంతుగా సహకారం అందించాలని జిల్లా ఉప విద్యాశాఖాధికారి జిలానీబాషా, కడప ఎంఈఓ పాలెం నారాయణ పిలుపునిచ్చారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ (మెయిన్) హైస్కూలు నుంచి ఏడురోడ్ల కూడలి వరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, ఇందిర, వ్యాయామ ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, సాజిద్, వినయ్‌లక్ష్మి, ఉపాధ్యాయులు తిరుపాల్, ఇలియాస్, చంద్రమౌళి, జబీవుల్లా, మైనుద్దీన్, సిద్దారెడ్డి, రవిశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అద్భుత జ్ఞాన సంపన్నులు అంధులు



మాట్లాడుతున్న రామసుబ్బారెడ్డి



హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

కడప కోటిరెడ్డి సర్కిల్ :

కనులు లేవని కలత చెందకుండా అంధులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అద్భుత జ్ఞాన సంపద వారి సొంతమని శాసనమండలి విప్ రామసుబ్బారెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాయల్ అంధుల సంఘం ఆధ్వర్యంలో లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలను గురువారం రాత్రి కడప నగరంలోని అంధుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. తొలుత లూయీ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ అంధుల కోసం లిపిని తయారు చేసిన మహనీయుడు లూయీ బ్రెయిలీ అని కొనియాడారు. అంధులకు గృహాలను నిర్మించాలని తన దృష్టికి వచ్చిందని ఈ విషయాన్ని సీఎంతో చర్చిస్తానని చెప్పారు. డీఆర్వో బాబయ్య మాట్లాడుతూ బ్రెయిలీ అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల సంక్షేమాధికారి వాణి, ఉపాధ్యాయ సంఘం నేత ఒంటేరు శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర అంధుల సంఘం ఉపాధ్యక్షుడు ప్రకాశ్‌రెడ్డి, కోశాధికారి రాజు, రమణ, ఆలిండియా రేడియో భాస్కర్, పాఠశాల హెచ్‌ఎం నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులతో ప్రత్యేకాధికారి, కోచ్

ఎస్‌జీఎఫ్ బాక్సింగ్ పోటీల్లో పతకాలు

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని వైఎస్ఆర్ క్రీడాపాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి బాక్సింగ్ పోటీల్లో పతకాలు సాధించారు. 2017 డిసెంబర్ 25 నుంచి 30వ తేదీ వరకు వారణాసిలో నిర్వహించిన 63వ ఎస్‌జీఎఫ్ జాతీయస్థాయి పాఠశాలల క్రీడల బాక్సింగ్ పోటీల్లో ఏపీ జట్టుకు రెండు కాంస్య పతకాలు లభించాయి. ఈ రెండు పతకాలు క్రీడాపాఠశాల విద్యార్థులే సాధించడం విశేషం. పాఠశాల విద్యార్థి ఆర్. పవన్ అండర్–14 విభాగంలో (32–34కిలోల విభాగం)లో కాంస్య పతకం, కె. చైతన్యరామ్‌చరణ్ అండర్–14 విభాగంలో (42–44 కిలోల విభాగం) కాంస్య పతకం సాధించారు. వీరిని క్రీడాపాఠశాల ప్రత్యేకాధికారి ఎ.నటరాజరావు, కోచ్ కె.శ్రీనివాస్‌రావు అభినందించారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

కడప అర్బన్: కడప నగరంలోని కేఆర్ఆర్ఎం పాఠశాలలో గురువారం అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది విద్యార్థులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ ద్వారా ఏర్పడే ప్రమాదాలను అరికట్టే విధానాన్ని ప్రదర్శన ద్వారా చేయించి చూపించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, అగ్నిమాపక శాఖ నుంచి ఎల్ఎఫ్ఎం సుబ్బయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



గ్యాస్ సిలిండర్ నుంచి వచ్చే మంటలను ఆర్పి వేసే విధానాన్ని వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు





నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రంలో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కడప కోటిరెడ్డి సర్కిల్: ఐదో విడత జన్మభూమి–మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక నేక్‌నామ్‌ఖాన్ కళాక్షేత్రంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. మెజిషియన్ ప్రదర్శించిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను కట్టిపడేసింది. చేతిరుమాలుతో పావురాలను సృష్టించడం ఉదరం నుంచి గుడ్లను నోటిలోకి వేయడం, తాడును పాములాగా నాట్యం చేయించడం వంటి ప్రదర్శనలతోపాటు వివిధ అంశాలు ప్రజలను అలరించాయి. నగరంలోని జయనగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జన్మభూమి పాటపై చేసిన బృంద నృత్యం ఆకట్టుకుంది. డిప్యూటీ ఈఓ జిలానీబాషా, సమాచారశాఖ సహాయ సంచాలకులు అబ్దుల్‌రఫీక్, అసిస్టెంట్ సోషియల్ వెల్ఫేర్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మైకు లాక్కోవడం దౌర్జన్యం



మాట్లాడుతున్న డాక్టరు ఎం సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల: పులివెందులలో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుండగా సాక్షాత్తు సీఎం చంద్రబాబు మైక్ లాక్కోవడం దౌర్జన్యకరమని వైఎస్సార్ సీపీ జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఎం సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నిడుజివ్వి గ్రామంలో గురువారం నిర్వహిస్తున్న జన్మభూమిని కార్యక్రమాన్ని ఆయన బహిష్కరించి మీడియాతో మాట్లాడుతూ ప్రజల సొమ్ముతో సభ నిర్వహిస్తూ ముఖ్యమంత్రి ఇది నా సభ అనడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎం సురేంద్రనాథ్‌రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి జయరామకృష్ణారెడ్డి, నాయకులు రఘునందన్‌రెడ్డి, రామాంజనేయులు, గంగాకృష్ణారెడ్డి, షర్ఫుద్దీన్, జగన్‌మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కార్యాలయ ఆవరణలోనే .. వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కడప అర్బన్ : కడప నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోనే గురువారం సాయంత్రం 6:30 గంటల సమయంలో వెంకటరమణ (45) అనే వ్యక్తి తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పోలీసుల, బంధువుల కథనం మేరకు... వివరాలిలా వున్నాయి. బ్రహ్మంగారి మఠం మండలం అగ్రహారానికి చెందిన వెంకటరమణకు, భార్య మల్లేశ్వరి, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఇటీవల కాలంలో భార్య, బంధువుల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దీంతో పలుమార్లు పెద్ద మనుషుల వద్ద పంచాయితీలు జరిగాయని అనుకుంటున్నారు. వెంకటరమణ జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి, వాహనాలు పార్కింగ్ చేసే ప్రదేశానికి వెళ్లాడు. తన వెంట తెచ్చుకున్న పురుగుల మందును సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే సిబ్బంది అప్రమత్తమై అతన్ని రిమ్స్‌కు తరలించారు. రిమ్స్ ఔట్ పోస్టు పోలీసుల సమాచారంతో ఒన్‌టౌన్ పోలీసులు రిమ్స్ ఐసీయూలో చికిత్స పొందుతున్న వెంకటరమణను పలుకరించారు. అపస్మారక స్థితిలో వున్న వెంకట రమణ కోలుకుంటే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం వుంది. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. ప్రస్తుతం రిమ్స్ ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు.

నీరు పుష్కలం.. భద్రత ప్రశ్నార్థకం

జమ్మలమడుగు:

పర్యాటక కేంద్రమైన మైలవరం జలాశయం నిండుకుండలా తయారైంది. అయితే పర్యాటకులకు మాత్రం రక్షణ కరువైపోయిందనే విమర్శలు వస్తున్నాయి. గత పదేళ్లుగా జలాశయంలో కనీసం రెండు టీఎంసీల నీరు కూడా కనిపించడం బరువుగా మారిపోయింది. అయితే ఇటీవల కృష్ణానది పరివాహక ప్రాంతాలలో భారీగా వర్షాలు పడటంతో శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా నీరు వచ్చి చేరింది. దీంతో గండికోట, మైలవరం జలాశయంతో పాటు, సర్వరాయసాగర్, పైడిపాళెం ప్రాజెక్టుల్లో కూడా నీరు నింపుతున్నారు. ప్రస్తుతం మైలవరం జలాశయంలో 6.360 టీఎంసీల నీరు వచ్చి చేరింది.దీంతో జలాశయం నీటితో కళకళలాడుతోంది.

పర్యాటకుల భద్రత కరువైంది: పర్యాటక ప్రాంతమైన మైలవరం జలాశయం చూసేందుకు సెలవులు, ఆదివారం పూట పర్యాటకుల సందడి ఎక్కువగా ఉం టుంది. వివిధ ప్రాంతాల నుంచి స్కూల్ విద్యార్థులు గండికోటతోపాటు మైలవరం జలాశయం, కొలిమిగుండ్ల మండలంలోని బెలూం గుహలను చూసేందుకు ఎక్కువ సంఖ్యలో వస్తున్నారు. అయితే ఈ ప్రాంతంలో మైలవరం జలాశయం గేట్ల వద్ద ఏర్పాటు చేసిన రక్షణ గోడలు పూర్తిగా పడిపోయాయి. రాత్రి పూట మైలవరం జలాశయం పరిస్థితి మరిం త ఘోరంగా ఉంటుంది. మొత్తం జలాశయం వద్ద అంధకారంగా ఉంటుంది. ప్రాజెక్టు వెంబడి వీధి దీపాల కోసం స్తంభాలు ఏర్పాటు చేసినా ఒక్కటీ వెలగడం లేదు.

ఆధునీకీకరణ ... మైలరం జలాశయం ఆధునీకరణ పనుల కోసం 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. మైలవరం జలాశయం దక్షిణ, ఉత్తరకాలువలతోపాటు, దాని ఉప కాలువల ఆధునికీకరణ పనులు చేసేందుకు రూ.150 కోట్లతో పనులు ప్రారంభించారు. ఉత్తర కాలువ ఆధునికీకరణ పనులను రత్న కన్‌స్ట్రక్షన్ చేసింది. దాదాపు 95 శాతం పనులు పూర్తి చేసింది. అయితే దక్షిణ కాలువ ఆధునికీకరణ పనులతోపాటు, మైలవరం జలాశయం వద్ద ఉన్న గేట్లు, రోడ్డు, రక్షణ గోడ పనులు చేయాల్సి ఉంది. అయితే రిత్విక్ కంపెనీ పనులు చేయకపోవడంతో పనులు నిలిచిపోయాయని ఇరిగేషన్ అధికారులు పేర్కొంటున్నారు.

పూర్తికాని 91వ ప్యాకేజీ పనులు... మైలవరం జలాశయం గేటు పనులతోపాటు, జలాశయం ఆవరణం ఆధునికీకరణ పనులు చేయవలసి ఉంది. ఈ పనులు 91వ ప్యాకేజీలో పెట్టారు. అయితే రిత్విక్ కంపెనీ 91వ ప్యాకేజీ పనులు పూర్తి చేయకపోవడంతో టెండర్‌లను రద్దు చేయాలని ఇరిగేషన్ అధికారులు ఉన్నతాధికారులకు రెండు సార్లు నివేదికలు ఇచ్చారు. అయితే ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వకపోవడంతోనే పనులన్నీ అలాగే ఉండిపోయాయని తెలుపుతున్నారు. ఇటీవల మైలవరం ప్రాజెక్టు గేట్ల వద్ద నుంచి దూకి మృత్యువాడ పడుతున్న వారి సంఖ్య పెరిగిపోతోంది. గేట్ల వద్ద పహారా సక్రమంగా ఉండటంలేదని పర్యాటకులు వాపోతున్నారు. గేట్ల వద్దకు వెళ్లగానే రక్షణ గోడలు సక్రమంగా లేకపోవడంతో పర్యాటకులు కూడ ఎక్కువ సేపు నిలబడకుండ వెళ్లిపోతున్నారు.



మైలవరం జలాశయంలో ఉన్న నీరు, గోడ కూలిపోవడంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పైపులు

మైలవరం జలాశయం నీటి నిల్వ

సామర్థ్యం:	దాదాపు 10 టీఎంసీలు
ఉత్తర కాలువ పొడవు :	34.34 కిలోమీటర్లు
దక్షిణ కాలువ పొడవు :	44.44 కిలోమీటర్లు
2006లో ఆధునికీకరణ పనులకు శ్రీకారం	
కేటాయించిన నిధులు :	రూ. 150 కోట్లు
ఉత్తరకాలువలో జరిగిన పని:	రూ. 74 కోట్ల ఖర్చు
పనులు:	95 శాతం పూర్తి
మిగిలిన పనులు :	రూ. 3 కోట్ల పనులు
దక్షిణ కాలువ ఆధునికీకరణ కోసం	
కేటాయించిన నిధులు :	రూ. 73.57 కోట్లు
ఇంతవరకు ఖర్చుచేసిన నిధులు:	రూ. 49.04 కోట్లు

లీకేజీలు ఏమీ లేవు..

మైలవరం జలాశయంలో గేట్ల వద్ద లీకేజీలు ఏమీ లేవు. ప్రస్తుతం జలాశయంలో 6.38టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఆనకట్టకు ఉన్న 13గేట్ల వద్ద ఎటువంటి లీకేజీలు లేవు. స్ట్రాంగ్‌గా ఉన్నాయి. ఇటీవల నీరు వస్తుండటంతో గేట్లు ఎత్తి ట్రయల్‌రన్ కూడా చేశాం.

– సుధాకర్, ఈఈ మైలవరం జలాశయం

వరద చరిత్ర హీనుడిగా మిగిలిపోతాడు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు టౌన్ : చేనేతలు తన వారు కాదని.. మూడు నెలలుగా పింఛన్ ఇవ్వకుండా వారిని రోడ్డుకీడ్చిన టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నంద్యాల వరదరాజులరెడ్డి చరిత్ర హీనుడుగా మిగిలిపోతాడని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం ఆయన చేనేతలతో కలిసి నిరాహార దీక్ష చేశారు. పింఛన్లు తీసుకునేందుకు 77మంది చేనేత లబ్ధిదారులు పట్టణంలోని కన్నుల ఆస్పత్రిలో నిర్వహిస్తున్న జన్మభూమి సభ వద్దకెళ్లినా ఎమ్మెల్యే దీక్ష కొనసాగించారు. అనంతరం చేనేతలు పింఛన్లు తీసుకుని దీక్షా శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత వృత్తి మీద జీవనాన్ని కొనసాగించే ఈ పేదలు టీడీపీ ఇన్‌చార్జి వరద సిఫార్సు చేసిన వారు కాదని, ఓట్లు వేస్తారో లేదో తెలియదని, పింఛన్ రద్దు చేయాలని అధికారులపై ఒత్తిడి తెచ్చారన్నారు. 31 రోజుల కిందట ఈ పోరాటం ప్రారంభించి పలు రూపాల్లో ఆందోళనలు చేసిన తర్వాత పింఛన్లు అందాయని తెలిపారు. ఎమ్మెల్యే దీక్ష చేసి చేనేతల కోసం ఏం సాధిస్తాడని వరద అవహేళన చేశాడన్నారు. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఇలాగే పోరాటం చేస్తామన్నారు. సంక్రాంతి పండుగను చేనేతలు సంతోషంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ నెల 12న మున్సిపల్ కార్యాలయంలోనే దుస్తులు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్, కౌన్సిలర్లు శివకుమార్ యాదవ్, రాజుపాళెం మండల కన్వీనర్ ఎస్‌ఏ నారాయణరెడ్డి, వైఎస్సార్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు షేక్షావలి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి లక్కిరెడ్డి పవన్ రెడ్డి, నాయకులు ఆయిల్ మిల్ ఖాజా, పోసా భాస్కర్, బడిమెల చిన్నరాజా, బూసం రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంపై గౌరవం లేని ముఖ్యమంత్రి

- జిల్లా అభివృద్ధిపై బూటకపు మాటలు
- దివంగత సీఎం వైఎస్సార్ హయాంలోనే ప్రాజెక్టులకు ఊపిరి
- ఆకేపాటి అమర్‌నాథరెడ్డి



రాజంపేట : ప్రజాస్వామ్య వ్యవస్థ అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు గౌరవం లేదని వైఎస్సార్ సీపీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి విమర్శించారు. తన స్వగృహంలో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాసేలా రాష్ట్రంలో పాలన జరుగుతోందన్నారు. పులివెందులలో బుధవారం నిర్వహించిన జన్మభూమి సభలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మాట్లాడుతుంటే సీఎం స్వయంగా లేచి మైకు లాక్కోవడం, కట్ చేయడం ఆ పదవికి అగౌరవమని పేర్కొన్నారు. దీన్ని వైఎస్సార్ సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. జిల్లాలో రైతుల కోసం మేలు చేసిన దివంగత సీఎం వైఎస్సార్ గురించి ఎంపీ అవినాష్‌రెడ్డి చెబుతుంటే సభలో జనం నుంచి వచ్చిన అనూహ్య స్పందనను ముఖ్యమంత్రి ఓర్చుకోలేకపోయారని తెలిపారు. అలాగే టీడీపీ అధికారం చేపట్టిన నాటినుంచి ప్రొటోకాల్ పాటించడం లేదన్నారు. ప్రొటోకాల్ లేకుండా జన్మభూమి వేదికపై పార్టీ నాయకులను కూర్చోబెడుతున్నారని విమర్శించారు. గాలేరు-నగరిని మూడు నెలల్లో పూర్తి చేసి జాతికి అంకితం చేస్తానని సీఎం జిల్లా పర్యటనకు వచ్చిన ప్రతి సందర్భంలో అంటున్నారని, ఆ మేరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలోనే జిల్లాలో ప్రాజెక్టులు ఊపిరి పోసుకున్నాయని గుర్తు చేశారు. అవి దాదాపు 80శాతం పూర్తి అయ్యాయని వివరించారు. జిల్లా అభివృద్ధిపై సీఎం ప్రకటనలు చేయడం మామూలైందన్నారు. ప్రజా సంక్షేమాన్ని తన సొంత నిధులతో అమలు చేస్తున్నట్లు, తనకే ఓట్లు వేయాలని ప్రజల్ని కోరడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రజాస్వామ్యయుతంగా నడుచుకోవాలని ఆకేపాటి సూచించారు.

విద్యాసాగర్‌రెడ్డి అందరికీ ఆదర్శనీయుడు


కాశిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆకేపాటి

రాజంపేట టౌన్: విద్యుత్‌శాఖ రిటైర్డ్ సీఎండీ దివంగత కాశిరెడ్డి విద్యాసాగర్‌రెడ్డి జీవితం అందరికీ ఆదర్శమని వైఎస్సార్ సీపీ రాజంపేట పార్లమెంటరీ జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక ఏబీ చంద్రారెడ్డి గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన విద్యాసాగర్‌రెడ్డి సంస్మరణ సభలో ఆకేపాటి మాట్లాడుతూ విద్యాసాగర్‌రెడ్డి జీవన ప్రయాణం పేద ప్రజలకు నిరంతరం తనవంతు సేవ చేస్తూ, నిజాయితీగా, నిరాడంబరంగా సాగిందన్నారు. ప్రతి అధికారి, ఉద్యోగి విద్యా సాగర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి అన్నారు. తొలుత విద్యాసాగర్‌రెడ్డి చిత్రపటానికి ఆకేపాటి పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ మంత్రి ఎంవీ మైసూరారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసిరెడ్డి మదన్‌మోహన్‌రెడ్డి, మాజీ ఏజీపీ వీ.గురుప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాది కాశిరెడ్డి గిరిచంద్రారెడ్డి, విద్యుత్‌శాఖ ఎస్ఈ ఎం.శివప్రసాద్ రెడ్డి, రిటైర్డ్ సీఈ శివరామిరెడ్డి, రిటైర్డ్ డైరెక్టర్ డి.రవీంద్రనాథ్‌రెడ్డి, డీఈలు చంద్రశేఖర్‌రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, ఏడీఈ సుబ్రమణ్యం, లయన్స్ క్లబ్ ప్రతినిధి కసిరెడ్డి అశోక్‌కుమార్‌రెడ్డి, సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు భూమన్ శివశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆశల పల్లకిలో..

- వైవీయూ అధ్యాపక పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌లు విడుదల
- 31లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు
- అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు తీవ్ర పోటీ

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయంలో అధ్యాపక పోస్టుల భర్తీకి సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో ఈనెల 6వ తేదీలోపు నోటిఫికేషన్‌లు జారీ చేయాలని ఆదేశించిన నేపథ్యంలో వైవీయూ అధికారులు సైతం ఆ దిశగా అడుగులు వేశారు. ఇందులో భాగంగా ఈనెల 3న బ్యాక్‌లాగ్/ క్యారీఫార్వర్డ్ /అన్‌ఫిల్డ్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీ చేశారు. శుక్రవారం ఫేజ్–1 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ కానుండగా, శనివారం ఫేజ్–2 కింద మరో నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ఈ నోటిఫికేషన్‌ల ద్వారా భర్తీ చేయనున్నారు. కాగా వీటికి సంబంధించిన రోస్టర్‌ను, పోస్టుల వివరాలను వైవీయూ వెబ్‌సైట్‌లో ఉంచారు. ఆన్‌లైన్ ద్వారా ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

పోస్టులకు స్క్రీనింగ్ టెస్ట్..

విశ్వవిద్యాలయంలో అధికసంఖ్యలో భర్తీ కానున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అభ్యర్థుల నుంచి తీవ్ర పోటీ ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని విశ్వవిద్యాలయాల్లో భర్తీ చేయనున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించిన సిలబస్‌ను సైతం వెబ్‌సైట్‌లో ఉంచడంతో అభ్యర్థులు ఈ పరీక్షలో అర్హత సాధించేందుకు సన్నద్ధం అవుతున్నారు. ఈ టెస్ట్‌లో సైతం రిజర్వేషన్లను అనుసరించి కటాఫ్‌గా నిర్ణయించి అర్హత సాధించిన అభ్యర్థులకు విశ్వవిద్యాలయంలో ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తారు. వీటితో పాటు అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అర్హతలు, అనుభవం, పరిశోధన తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయనున్నారు.



వైవీయూ పరిపాలన భవనం

కోర్టు తీర్పును అనుసరించి ఫలితాల ప్రకటన..?

వైవీయూలో అధ్యాపకుల నోటిఫికేషన్ కోసం జారీ చేసిన జీఓనెం. 28 పై వైవీయూ నుంచి అధ్యాపకులు కోర్టును ఆశ్రయించారు. దీంతో రిట్‌పిటీషన్ నెంబర్ 39248/2017ను కోర్టు స్వీకరించడంతో పాటు ఈ నియామక ప్రక్రియపై ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు ఈ ప్రక్రియపై స్టే విధించింది. దీనిపై విశ్వవిద్యాలయం అధికారులు తమ వాదనలు తెలియజెప్పడంతో నియామక ప్రక్రియ కొనసాగించేందుకు అనుమతించినట్లు.. తుది ఫలితాలు మాత్రం కోర్టు తీర్పునకు లోబడి ఉండేలా ఆదేశాలు జారీచేసినట్లు సమాచారం. దీంతో విశ్వవిద్యాలయ అధికారులు నోటిఫికేషన్‌లు జారీ చేశారు.

పకడ్బందీగా నియామక ప్రక్రియ..



వైవీయూలో అధ్యాపక పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్‌లు జారీ చేస్తున్నాం. ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తాం. అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే స్క్రీనింగ్ టెస్టు అనంతరం ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపికలు చేపడతాం. జీఓ నెం. 28పై గతంలో కోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకున్నాం. కోర్టు ఆదేశాలకు లోబడి తుది ఫలితాలు వెల్లడిస్తాం. – ఆచార్య కె. చంద్రయ్య, రిజిస్ట్రార్, వైవీయూ

నేటి జన్మభూమి వివరాలు

కడప సెవెన్‌రోడ్స్: జన్మభూమి–మా ఊరు కార్యక్రమం శుక్రవారం జిల్లాలోని 86 గ్రామ పంచాయతీలు, 27 మున్సిపల్ వార్డుల్లో జరుగుతుందని కలెక్టర్ బాబూరావునాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామసభలు ఉదయం 10 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. గ్రామ సభల్లో పాల్గొనే ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించి పరిష్కారాన్ని పొందాలని తెలిపారు. అర్జీలు సమర్పించేటపుడు తమ ఆధార్ సంఖ్య, సెల్ నెంబరు తప్పక ఇవ్వాలని సూచించారు. ఇందువల్ల అర్జీలపై తీసుకున్న చర్యలను సంబంధిత అర్జీదారునికి తెలియజేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

సమాజసేవలో భాగస్వాములు కావాలి

– వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి

వైవీయూ/పెండ్లిమర్రి: సమాజసేవలో విద్యార్థులు భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని వైవీయూ వైస్ చాన్సలర్ ఆచార్య అత్తిపల్లి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం పెండ్లిమర్రి మండలం పరిధిలోని రంపతాడు గ్రామంలో వైవీయూ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సామాజిక బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య కె. సత్యనారాయణరెడ్డి, వైవీయూ ఓడీఎఫ్ సమన్వయకర్త ఆచార్య పి. పద్మ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బహిరంగ మలవిసర్జన రహిత కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్–1 ప్రోగ్రాం ఆఫీసర్ విజయ భారతి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

జన్మభూమిని పక్కాగా నిర్వహించాలి

– కలెక్టర్ బాబూరావునాయుడు

కడప సెవెన్‌రోడ్స్: ఐదో విడత జన్మభూమి కార్యక్రమాలను ప్రతిరోజు విషయం వారీగా పక్కాగా నిర్వహించి విజయవంతం చేయాలని కలెక్టర్ బాబూరావునాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం జన్మభూమి కార్యక్రమాలపై కాశినాయన మండల రెవెన్యూ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. చేనేత కార్మికులకు గుర్తింపుకార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆ శాఖ సహాయ సంచాలకులు జయరామయ్యను ఆదేశించారు. జనవరి 31లోగా మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఈనెల 7న జిల్లాలోని అన్ని ప్రాంతాలలో 5కే రన్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.

వానపాముల సంగతి ఏమైంది!

– 20లోపు నిర్ణయం తీసుకోవాలి

కడప సిటీ: జిల్లాలో వర్మీ కంపోస్టు యూనిట్ల లబ్ధిదారులకు వానపాములు అందించేందుకు ఎంపీడీఓలు,ఏపీఓలు చర్యలు తీసుకోవాలని డ్వామా అడిషనల్ పీడీ మొగిలిచెండు సురేష్ తెలిపారు. గురువారం ఆయన జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, ఏపీఓలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 10,448 వర్మీ కంపోస్టు యూనిట్లు మంజూరు చేశామన్నారు.ఇందుకుగాను ఒక్కో యూనిట్ విలువ రూ. 22 వేలు కాగా ఇందులో వానపాములకు రూ.2000లు కేటాయించామన్నారు. అయితే ఈ వానపాములను రైతులకు అందజేసే బాధ్యత వీఓలకు అప్పజెప్పామన్నారు. వీరి ఖాతాల్లో దాదాపు రూ.2కోట్లకు పైగా మొత్తం ఉందని తెలిపారు.జనవరి 20లోపు వీఓల అకౌంట్ల నుంచి ఎంపీడీఓల ఖాతాల్లో జమ చేసేందుకు ఆయా మండలాలకు చెందిన ఏపీఓలు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామని వివరించారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న టీడీపీ

కడప వైఎస్‌ఆర్ సర్కిల్: రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం ఖూనీ చేస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఈశ్వరయ్య విమర్శించారు. గురువారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పులివెందులలో టీడీపీ నాయకులు ప్రజాస్వామ్య వ్యవస్థను మరచి ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. గండికోట ప్రాజెక్టు రెండవ దశ పనుల కోసం జిల్లా ప్రజలతో పాటు తిరుపతి, నగరి ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రెండవ దశ పనులు పూర్తయితే దాదాపు 2.50 వేల ఎకరాలు సాగు కోసం నీరు అందుతుందన్నారు. ప్రభుత్వం ఈ విధంగా చర్యలు తీసుకోకుండా సంప్రదాయ మర్యాదలను మరచి ప్రవర్తించడం సిగ్గుచేటన్నారు. విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని జనవరి 27 నుంచి చేస్తున్న సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యుత్ కార్మికులకు హామీ ఇచ్చిన విధంగా రెగ్యులర్ చేసి వారి సంక్షేమం కోసం పాటుపడాలన్నారు.

నిక్కచ్చిగా విధులు నిర్వహిస్తా

- నూతన అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) అద్నాన్ నయీం ఆస్మి
- బాధ్యతలు స్వీకరణ


ఎస్పీ బాబూజీ అట్టాడను కలిసిన నూతన అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) ఏఎన్ ఆస్మి

కడప అర్బన్: పక్కా ప్రణాళికతో, ఉన్నతాధికారుల ఆదేశాలతో పకడ్బందీగా విధులు నిర్వహిస్తానని జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా బాధ్యతలు చేపట్టిన అద్నాన్ నయీం ఆస్మి అన్నారు. గత నెల 18న జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా నియమితులైన ఆయన గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో విధుల్లో చేరారు. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎస్పీ బాబూజీ అట్టాడను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన)నను కలిశారు. అనంతరం ఆర్ఎస్‌టీఎఫ్ (రెడ్ శాండర్స్ టాస్క్‌ఫోర్స్) అధికారులు, సిబ్బంది ఆస్మిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో గతంలో పని చేసిన ఓఎస్‌డీల మాదిరిగానే తాను పకడ్బందీగా పని చేస్తానన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రధానంగా ఎర్రచందనం అక్రమ రవాణా నివారణలో తన వంతు కృషి చేస్తానన్నారు.

నయీం ఆస్మి నేపథ్యం..



జమ్ము అండ్ కాశ్మీర్ రాష్ట్రం శ్రీనగర్‌కు చెందిన ఏఎన్ ఆస్మి 2013 ఆర్ఆర్ ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. సెయింట్ స్టీఫెన్ కాలేజ్ ఆఫ్ ఢిల్లీ యూనివర్శిటీలో పొలిటికల్ సైన్స్‌లో ఉన్నత విద్య పూర్తి చేశారు. ఐపీఎస్‌కు ఎంపికైన ఆయన మన రాష్ట్రంలో 2015లో గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్‌గా, రంపచోడవరం ఏఎస్పీగా 2016 నుంచి ఇప్పటి వరకు పని చేశారు. అక్కడి నుంచి అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది జిల్లాలో అదనపు ఎస్పీ (ఆపరేషన్స్)గా బాధ్యతలు చేపట్టారు.

ప్రజా సంకల్ప యాత్ర



ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

- అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

- దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్య

నవ వసంతం



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో
జగనన్నతో చెల్లెమ్మలు



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు ని



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లి





...డొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..



...యోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవ రిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతక వచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారం లోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసు కుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియో జకవర్గంలో కొనసాగింది.

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత

• నీవెంటే



...ం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

Praja Sankalpa Yaatra



హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచే స్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికు న్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపి స్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..



ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దిన సరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేత నాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండ నిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నా డని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అను కున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం

కార్గోసేవలతో రూ.6కోట్ల ఆదాయం

● కడపజోన్ డీసీటీఎం వెంకటేశ్వరరెడ్డి

రాజంపేట: కార్గో (కొరియర్,పార్శిల్)సేవలతో కడప ఆర్టీసీకి రూ.6కోట్ల ఆదాయం వచ్చిందని కడప, కర్నూలు, అనంతపురం జోన్ డీసీటీఎం(మార్కెటింగ్ అండ్ కమర్షియల్) జి. వెంకటేశ్వరరెడ్డి అన్నారు. గురువారం రాజంపేట ఆర్టీసీడిపోలోని పార్శిల్, కొరియర్ రవాణా కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కడప జిల్లాలోని ఏడు డిపోల్లో ఉన్న కార్గో సెంటర్‌ను కంప్యూటీకరణ చేశామన్నారు. ఇందువల్ల పార్శిల్, కొరియర్ రవాణా వ్యవస్థలో పారదర్శకత ఉంటుందన్నారు. పార్శిల్ పంపేవారికి, ఇచ్చేవారికి ఇద్దరికి మేసేజ్‌లు వస్తాయన్నారు. రవాణా తీరు గురించి తెలియచేసే విధంగా సాఫ్ట్‌వేర్‌ను ఆర్టీసీ అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. కార్గో వ్యవస్థలో కంప్యూటీకరణను తీసుకురావడం వల్ల ఎలాంటి అవకతవకలు ఉండవన్నారు. ఇక నుంచి బిల్లులు ఉండవని, అంతా కంప్యూటర్ బిల్లు అని చెప్పుకొచ్చారు. పార్శిల్ ట్రాకింగ్ వ్యవస్థను కూడా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్గో సేవలతో ఆర్టీసీ రూ.28కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎటీఎం (కమర్షియల్) కె.కృష్ణమూర్తి, రాజంపేట డిపో మేనేజరు ఎంవీ కృష్ణారెడ్డి, కార్గోసెంటర్ ప్రతినిధి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిలదీత.. నిరసన


పింఛన్ రాలేదంటూ ఎంపీడీఓను నిలదీస్తున్న వృద్ధ మహిళలు

- మూడోరోజు పేలవంగా ముగిసిన గ్రామసభలు
- సమస్యలు పరిష్కరించని ప్రభుత్వం
- ఆసక్తి చూపని ప్రజలు

కడప అగ్రికల్చర్ : జన్మభూమి–మా ఊరు కార్యక్రమం మూడోరోజు జిల్లాలో గురువారం పేలవంగా ముగిసింది. ప్రొద్దుటూరు పట్టణంలోని 10, 11 వార్డులలో నిర్వహించిన సభలో మంత్రి ఆదినారాయణరెడ్డి పాల్గొని మాట్లాడుతుండగా అక్కడి ప్రజలు ఇళ్ల నిర్మాణాలకు ఖర్చంతా తామే పెడతామని ప్రభుత్వం చెప్పిందని, కానీ ఇంతవరకు ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదంటూ మంత్రిని నిలదీశారు. రాయచోటి పట్టణంలో నిర్వహించిన సభలో ఓ వృద్ధుడు సమస్యలపై ప్రస్తావించగా, టీడీపీ నాయకులు మైకు లాక్కొని పక్కకు నెట్టడంతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. కడప నగరంలోని మూడవ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మిదేవి మాట్లాడుతూ గత జన్మభూమిలో ఏ సమస్యలు పరిష్కారం కాలేదని, ప్రోటోకాల్ పాటించకుండా వేదికపైకి ఎవరెవరో వచ్చి కూర్చొన్నారని సభను బహిష్కరించి వెళ్లిపోయారు. చాపాడులో ఇంటి స్థలాలు, పింఛన్లు మంజూరు కాలేదని, మరుగుదొడ్ల బిల్లులు రాలేదని అధికారులతో ప్రజలు వాగ్వివాదానికి దిగారు. బద్వేలు మున్సిపాలిటీలో నిర్వహించిన సభకు అధికారులు ఆలస్యంగా రావడంతో సీపీఎం నాయకులు అధికారులను నిలదీశారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో నిర్వహించిన సభల్లో ప్రజలు పెద్దగా ఆసక్తి చూపలేదు.

ఏమి ఇచ్చారని వచ్చారు

తొండూరు : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. గురువారం మండలంలోని మడూరు గ్రామంలోని రామాలయం వద్ద మండల స్పెషలాఫీసర్ జయరామయ్య ఆధ్వర్యంలో సర్పంచ్ పల్లె ప్రకాష్‌రావు అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేశారు. ప్రారంభం నుంచి అధికారులను ప్రజలు నిలదీశారు. గతంలో ఇచ్చిన అర్జీలకే మోక్షంలేదు. ఇప్పుడు గ్రామసభలు పెట్టి మా నుంచి అర్జీలు తీసుకుని జిరాక్స్‌లకు పది, 20 రూపాయలు ఖర్చు చేయించి వాటి చెత్త బుట్టల్లో వేస్తున్నారు. ఇలాంటప్పుడు ఎందుకు అర్జీలు ఇవ్వాలంటూ నిలదీశారు. మా ఊరులో జన్మభూమి వద్దు.. ఏమీ వద్దు.. ఇక్కడి నుంచి వెళ్లిపోండని అన్నారు. అధికారులు మైకు తీసుకొని మాట్లాడుతుండగా. కొందరు గ్రామస్తులు మైక్‌ను కట్ చేశారు. మా గ్రామంలో ఎంతోమంది వికలాంగులు, వృద్ధులు, వితంతువులు ఉన్నారని.. నాలుగేళ్లుగా ఒకరికైనా పింఛన్, రేషన్ కార్డు ఇచ్చారా.. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించారా అంటూ అధికారులను నిలదీశారు.

టీడీపీ నాయకులు, అధికారులు ఏమి ఇచ్చారని.. ఏమి చేశారని మా ఊరికి వచ్చారంటూ ప్రశ్నించారు. మండలానికి చెందిన ఓ అధికార పార్టీ ముఖ్య నాయకుడు మీకు రుణమాఫీ ఇప్పిస్తామని బస్సుల్లో మమ్మల్ని అమరావతికి పిలిచుకొని వెళ్లారు. నెలలు గడుస్తున్నా మాకు రుణమాఫీ కాలేదన్నారు. నిన్న పులివెందులలో జరిగిన జన్మభూమి సభలో సీఎం రైతులకు అన్ని చేశామంటూ ప్రగల్భాలు పలికారని.. అన్ని చేసి ఉంటే మాకు రుణమాఫీ ఎందుకు కాలేదనిరైతులు ప్రశ్నించారు.

పోలీసుల వలయంలో...

తొండూరు మండలం మడూరు గ్రామంలో జరిగిన జన్మభూమి – మా ఊరు కార్యక్రమం పోలీసుల వలయంలో జరిగింది.గ్రామస్తులకు నచ్చజెప్పేందుకు పోలీసులు ప్రయత్నించారు. మాకు అన్యాయం జరిగితే సభ ఎలా నిర్వహిస్తారని గ్రామస్తులు అన్నారు. దీంతో పోలీసులు, గ్రామస్తుల మధ్య తోపులాట జరిగింది. గ్రామసభలో ప్రజలు కంటే ఎక్కువ సంఖ్యలో పోలీసులే ఉండటం గమనార్హం.

దస్తూరి బాగుండాలి



పరీక్షల్లో వ్యాకరణ దోషాలు లేకుండా చూసుకోవాలి. సమాధానాల్లో ఆకృతి, పరిమాణం, వ్యవధి వంటి దస్తూరి సూత్రాలు విధిగా పాటించాలి. ప్రశ్నకు ఎంత జవాబు రాయాలో అంతే రాయాలి.

– బొల్లు రామమోహన్, రచయిత, హిందీ భాష నిపుణుడు

ప్రశ్నను అర్థం చేసుకోవాలి



పేరాను ఒకటికి రెండు సార్లు చదవండి. ప్రశ్నలు బాగా చదివి అర్థం చేసుకోవాలి. గ్రామర్‌కు సంబంధించి టెన్సెస్, ప్యాసివ్‌వాయిస్, స్పీచ్, కాంబినేషన్, సెంటెన్స్‌పై దృష్టి సారించాలి. కన్వర్సెషన్ ప్రశ్న థీమ్ రిలేటెడ్‌గా ఉంటుంది.

– గంగయ్య, ఆంగ్ల భాష నిపుణుడు

అన్ని పాఠ్యాంశాలపై అవగాహన ఉండాలి



విద్యార్థులు తెలుగుభాషపై మక్కు వ పెంచుకోవాలి. అన్ని పాఠ్యాం శాలపై అవగాహన ఉండాలి. భాషాంశాల పట్ల జాగ్రత్తగా పట్టు సాధించాలి. సందేహాలను ఉపాధ్యాయుల వద్ద నివృత్తి చేసుకోవాలి. పాఠ్యాంశం చివరవున్న వ్యాకరణాంశాలను పరిశీలించాలి.

– బి.వి.సుబ్బారెడ్డి, తెలుగు భాష పండితుడు

పట్టుదల + ప్రణాళిక = విజయం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న సీఐ పద్మనాథన్



పాల్గొన్న పదో తరగతి విద్యార్థులు

ఉన్నత స్థాయి చదువుకు పదో తరగతి కీలక మెట్టు... ఇందులో ఉత్తమ ఫలితాలు సాధిస్తే.. భవిష్యత్తుకు ఎంతో దోహద పడుతాయి... ఇందుకోసం పట్టుదలగా చదవడంతోపాటు చక్కటి ప్రణాళిక అవసరం... అలాగే కొన్ని మెలకువలు పాటిస్తే సులభంగా విజయాన్ని అందుకోవచ్చు... ఈ నేపథ్యంలో 'సాక్షి' ఆధ్వర్యంలో పబ్లిక్ పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు... ఇందులో విద్యార్థులకు అవసరమైన సూచనలు, సలహాలను సబ్జెక్టు, విషయ నిపుణులు వివరించారు... ఇవి తమకు ఎంతగానో ఉపయోగ పడ్డాయని, భయాన్ని పోగొట్టాయని విద్యార్థులు పేర్కొన్నారు... థ్యాంక్స్.. టు.. సాక్షి అంటూ వారు ఆనందం వ్యక్తం చేశారు.

- **సాక్షి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన**
- **పోరుమామిళ్లలో సదస్సు ఆద్యంతం విజయవంతం**

పోరుమామిళ్ల/బద్వేలు:

పోరుమామిళ్లలో పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించేందుకు, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో హాజరయ్యేందుకు అవసరమైన సలహాలు, సూచనలు, మెలకువలు, జాగ్రత్తలు వివరిస్తూ.. అవగాహన కల్పించేందుకు గురువారం స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో సాక్షి ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కరెంటు రమణారెడ్డి సహకారంతో ఏర్పాటు చేశారు. సదస్సును ప్రారంభించిన సీఐ పద్మనాథన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన 'సాక్షి'కి అభినందనలు తెలిపారు. విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలంటే తనకెంతో ఆసక్తి అని పేర్కొన్నారు. ఇలాంటి వాటిలో పాల్గొని సలహాలు ఇచ్చే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ సమయంలో పిల్లలు చదువు పట్ల మాత్రమే దృష్టి పెట్టాలని, ఇతర అంశాల గురించి పట్టించుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, మదర్ థెరెసా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవిప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు సాక్షి నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలు అభినందనీయమన్నారు. పోరుమామిళ్లలో ఆయా సబ్జెక్టు నిపుణులతో విద్యార్థులకు పరీక్షల్లో విజయం సాధించేందుకు సూచనలు ఇప్పించడం హర్షదాయకమన్నారు. అందరి సలహాలను విద్యార్థులు ఆచరణలో పెట్టి విజయం సాధించాలన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీవీ ప్రసాద్ మాట్లాడుతూ సాక్షి ఓ అద్భుతమైన కార్యక్రమం నిర్వహించిందని, విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షల్లో మంచి మార్కులతో విజయం సాధించాలన్నారు.

ఆకట్టుకున్న వ్యక్తిత్వ వికాసం

కార్యక్రమంలో ముందుగా వ్యక్తిత్వ వికాస ప్రేరకుడు పోకల సుబ్బారెడ్డి గంట పాటు వ్యక్తిత్వ వికాసం గురించి వివరించారు. గంభీరమైన కంఠస్వరంతో.. విద్యార్థులు పరీక్షలకే కాక జీవితంలో నేర్చుకోవాల్సిన, పాటించాల్సిన అనేక అంశాలపై చక్కని ఉదాహరణలతో విశ్లేషిస్తూ పిల్లలను ఆకట్టుకున్నారు. 2 నెలల్లో పరీక్షలు ఉన్నందున ఈ కాలంలో సెల్, సినిమాలకు పూర్తిగా దూరంగా వుండాలన్నారు. ఏకాగ్రతతో చదివితే ప్రతి పాఠ్యాంశంపై పట్టు లభిస్తుందన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాన్ని సాధించాలన్నారు. మీ తల్లిదండ్రులు మీ భవిష్యత్తు కోసం చేస్తున్న త్యాగాన్ని మీరు గుర్తిస్తే, ఎక్కడా పొరపాట్లు చేయరని, పట్టుదలతో వారి ఆకాంక్షలను నెరవేర్చగలరన్నారు. ఉదయాన్నే తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి దినచర్య ప్రారంభించాలని సూచించారు. విద్యార్థులకు తల్లిదండ్రులు, గురువులు మాత్రమే గౌరవనీయులన్నారు. సినిమాలతో వ్యాపారాలు చేసుకునే హీరోలను ప్రేమిస్తున్నారని, అభిమానిస్తున్నారని, కని, పెంచిన, చదివించిన, ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం క్షమార్హం కాదన్నారు. సినీహీరోలపై అభిమానాలు వదులుకోవాలన్నారు. ఇప్పుడు మీరేం కావాలనుకుంటున్నారో అదే అవుతారని, పదిలో పదికి పది పాయింట్లు రావాలనుకుంటే తప్పక సాధిస్తారన్నారు.

ఇలా సులభంగా ఉత్తీర్ణత కావచ్చు



వెనుకబడిన విద్యార్థులు పేపర్-1లో గ్రాఫీ సమస్యలు, పేపర్-11లో నిర్మాణాలు సాధన చేస్తూ... సమితులు-సంభావ్యత వంటి అధ్యాయాలపై దృష్టి పెడితే సులభంగా ఉత్తీర్ణులు కావడానికి అవకాశం వుంటుంది.

– సయ్యద్‌జాఫర్, గణిత నిపుణుడు

సానుకూలంగా ఆలోచించాలి



సాంఘిక శాస్త్రంకు సమాజంలో ప్రాధాన్యత ఎక్కువ. మొదటి పేపర్‌లో దేశ జనాభా, వ్యవసాయం అంశాలపై సానుకూలంగా ఆలోచించాలి. సంవత్సర చదువుకు పరీక్షల సమయంలో సమాధానాలు ముఖ్యం. టెక్స్‌బుక్ బాగా చదవాలి.

– వి.శివప్రసాదరెడ్డి, సాంఘిక శాస్త్ర నిపుణుడు

సృజనాత్మకత అవసరం



పాఠ్యాంశాలలో జీవశాస్త్ర భావనలపై ఇచ్చిన పట్టికలు, సమాచారాన్ని విశ్లేషించుకుంటూ చదవాలి. అందువల్ల పార్ట్-బిలో ప్రశ్నలకు సులువుగా సమాధానాలు ఇవ్వవచ్చు. సృజనాత్మకత, విశ్లేషణ సామర్థ్యం పరీక్షల్లో ఉపయోగపడతాయి.

– ఎలిచెర్ల గజేంద్రనాథరెడ్డి, జీవశాస్త్ర నిపుణుడు

స్పష్టమైన అవగాహన ఉండాలి



విద్యాప్రమాణాలలో విషయ అవగాహన, ప్రయోగాలు, క్షేత్ర పరిశీలన, సమాచార నైపుణ్యం, ప్రాజెక్టు పనులు, జీవవైవిధ్యంలో ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశం వుంది. వాటిపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

– శివప్రసాదరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు

ఏ అంశాలపై దృష్టి పెట్టాలో తెలిసింది



సాక్షి ఏర్పాటు చేసిన కార్యక్రమం వల్ల మాకు అన్ని సబ్జెక్టుల్లో ఏ ప్రశ్నకు ఎలా సమాధానం రాయాలో తెలిసింది. ఏ ఏ అంశాలపై దృష్టి పెట్టాలో తెలిసింది. పుస్తకంలో వున్న వాటినే కాక సొంతంగా కొన్ని అంశాలను రాసే విషయం తెలిసింది.

– ఎం.రాజేశ్వరి, విజయ ఉన్నత పాఠశాల

చిట్కాలతో ఉపయోగం



పాఠ్యాంశాలలో చివర వున్న అభ్యాసాలను ఏ విధంగా సాధన చేయాలో, సులభంగా గుర్తుండే విషయాలను తెలుసుకున్నాను. నిపుణులు చెప్పిన చిట్కాలు మాకు ఎంతో ఉపయోగపడుతాయనుకుంటున్నా.

– సతీష్, వైష్ణవి ఉన్నత పాఠశాల

ఏకాగ్రతతో చదవాలని అర్థమైంది



ప్రతి రోజు పాఠ్యపుస్తకంలో ఏదో ఒక అభ్యాసాన్ని సాధన చేయడం అలవాటు చేసుకోవాలని తెలిసింది. పదజాలం పెంచుకోవడానికి పాఠ్యాంశాలను ఏకాగ్రతతో చదవాలని అర్థమయింది.

– లక్ష్మీప్రసన్న, వెంగమాంబ ఉన్నత పాఠశాల

పది పాయింట్లు సాధిస్తా



పదికి పది పాయింట్లు సాధించేందుకు 'సాక్షి' అవగాహన చక్కని వేదిక అయింది. పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించేందుకు ఈ సదస్సు ఉపయోగపడుతుంది. పది పాయింట్లు సాధిస్తానన్న నమ్మకం కలిగింది.

– సిద్దు గాయత్రి, సెయింట్ ఆంటోనీస్ పాఠశాల

ఎంతో ధైర్యం నింపింది



సాక్షి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ అవగాహన మాకు ఎంతో ఉత్సాహాన్ని, ధైర్యాన్ని నింపింది. పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలో.. మాలో ప్రేరణ నింపేలా సాగిన ఈ సదస్సును నిర్వహించిన 'సాక్షి'కి మా జోహార్లు.

– వరుణ్‌కుమార్, వెంకటేశ్వర ఉన్నత పాఠశాల

మా భవిష్యత్తుకు దోహదం



లేఖా రచన, వ్యాసాలు సులభ పద్ధతిలో ఎలా రాయాలో తెలుసుకున్నాం. ఏ లేఖలపై శ్రద్ధ పెట్టాలో, ఏ లేఖను ఎలా రాయాలో అర్థమయింది. ఈ వేదికలో తెలిపిన సూచనలు, సలహాలు మా భవిష్యత్తుకు ఎంతో దోహద పడతాయి.

– చౌడేంద్ర, ఆంటోనీస్ పాఠశాల

కడప సినిమాలు



రవి : హలో
ప్రతాప్ : 2 కంట్రీస్
రాజా (రహత్) : ప్రాజెక్ట్
మురళి : ఒక్కక్షణం
సుధ : ఆక్సిజన్
తాహర్ : సప్తగిరి ఎల్ఎల్‌బీ
అమీర్ : టైగర్ జిందా హై
రమేష్ : మళ్లీరావా
అప్సర : రాజుగారి గది-2
ఎస్ఆర్: ఎంసీఏ..

నోటీస్ బోర్డ్

7న ముగ్గులు, చిత్రకళ పోటీలు

కడప కల్చరల్: సంక్రాంతి సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మహిళలకు ముగ్గులు, చిత్రకళ పోటీలను నిర్వహించనున్నామని జిల్లా పర్యాటకాభివృద్ధి సంస్థ మహిళా విభాగం అధ్యక్షులు నెమలిదిన్నె నాగవేణి ఒక ప్రకటనలో తెలిపారు. కడప పాత కలెక్టరేట్‌లోని సంస్థ కార్యాలయం వద్ద ఈ పోటీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు అదేరోజున సర్టిఫికెట్లు, బహుమతులను అందజేస్తామని తెలిపారు. ఆసక్తిగల వారు 96421 68433 నెంబరులో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

అవీ..ఇవీ

బీసీ సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా ఆదినారాయణ



నియామక పత్రం అందజేస్తున్న లింగమూర్తి

కడప కోటిరెడ్డిసర్కిల్: బీసీ సంక్షేమ సంఘం జిల్లాప్రచార కార్యదర్శిగా పట్టుపోగుల ఆదినారాయణను నియమించినట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లింగమూర్తి తెలిపారు. గురువారం రాజీవ్ పార్కు దగ్గరున్న సంఘం కార్యాలయంలో ఆయనకు నియామకపత్రం అందజేశారు. చేలోరవి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్న రెవెన్యూ అధికారి

కడప కోటిరెడ్డిసర్కిల్: కడప నగరంలో ప్రజాపంపిణీ వ్యవస్థ కింద సరఫరా చేయాల్సిన బియ్యాన్ని అక్రమంగా ఇతర ప్రాంతానికి తరలిస్తుండగా కడప రైల్వేస్టేషన్‌లోని మూడవ ప్లాట్‌ఫాం వద్ద స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ అధికారి నాగార్జునరెడ్డి తెలిపారు. గురువారం రాత్రి కొందరు వ్యక్తులు 11 క్వింటాళ్ల బియ్యాన్ని రైలులో తరలించేందుకు సిద్ధం చేయగా తమకు అందిన సమాచారం మేరకు దాడి చేసినట్లు ఆయన వివరించారు.

డ్రైనేజీ.. జర దేఖోజీ!

- శంకరాపురంలో ఇళ్లను చుట్టుముట్టిన డ్రైనేజీ నీరు
- అవస్థలు పడుతున్న స్థానికులు



బండలు వేసి కాలువను కప్పేసిన దృశ్యం

కడప కార్పొరేషన్:

కడప నగరం శంకరాపురంలో డ్రైనేజీ సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. మదర్ ఇండియా స్కూల్ ఎదురుగా ఉన్న వీధిలో డ్రైనేజీ కాలువలు ఆక్రమణకు గురై మూసుకుపోవడంతో పోయే మార్గం లేక డ్రైనేజీ నీరు ఎక్కడికక్కడ నిలిచిపోయింది. ఇక్కడ ఇళ్ల వెనుక, ముందు డ్రైనేజీ కాలువలు ఉండగా ఇవి ఆక్రమణలతో మూసుకుపోయాయి. దీంతో ఇళ్ల నుంచి వెలువడే నీరు బయటికి పోయే మార్గం లేక ఇళ్లచుట్టూ నిలిచిపోయింది. ఫలితంగా ఎవరి ఇంట్లో కూడా బాత్‌రూమ్ నీళ్లు బయటికి పోవడం లేదు. ఆ నీటి నుంచి దుర్వాసన, దోమలు, ఈగలు వ్యాపించడం వల్ల రోగాల బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక ప్రజలు కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు అర్జీలిచ్చినా స్పందించిన పాపాన పోలేదని చెబుతున్నారు. చిన్నచిన్న ఆక్రమణలను తొలగించి కాలువ ఏర్పాటు చేస్తే అందరికీ ఉపయోగం కలుగుతుందని, అయితే అధికారులు చొరవ తీసుకోకపోవడం వల్ల ఈ సమస్య పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



శంకరాపురంలో మదర్ ఇండియా స్కూల్ ఎదురుగా ఇళ్ల పక్కన నిలిచిపోయిన డ్రైనేజీ నీరు

దుర్వాసన భరించలేక పోతున్నాం

మా ఇళ్ల చుట్టూ డ్రైనేజీ నీరు నిలిచిపోయింది. చుట్టుపక్కల వాళ్లు కాలువను బ్లాక్ చేశారు. అధికారులు ఇక్కడికి వచ్చి చూస్తే సమస్య తీవ్రత తెలుస్తుంది. మా బాత్‌రూముల్లో నీళ్లు కూడా బయటికి పోవడం లేదు. కాలువపై బండలు వేసి కప్పేయడం వల్ల పూడిక తీసేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. చాలా ఇబ్బందులు పడుతున్నాం. - సుదర్శన్, శంకరాపురం



శభాష్



బ్లూకోల్ట్ కానిస్టేబుల్ రఫీ



హోంగార్డు రమణయ్య

నగరంలోని బ్లూకోల్ట్ సిబ్బంది గురువారం తెల్లవారుజామున విధి నిర్వహణలో ఉండగా ఎర్రముక్కపల్లె స్టేట్‌బ్యాంక్‌లో అగ్ని ప్రమాదాన్ని గుర్తించారు. వెంటనే సంబంధిత అధికారులకు సమాచారమిచ్చి ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారు.

జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాల్సిందే



దీక్షలకు సంఘీభావం తెలుపుతున్న ప్రిన్సిపల్ కరుణాకర్

కడప వైఎస్ఆర్ సర్కిల్: విభజన చట్టంలో పేర్కొన్న ప్రకారం జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించాల్సిందేనని.. ఈ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా నిర్ణయం తీసుకోవాలని శ్రీహరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరుణాకర్ డిమాండ్ చేశారు. నగరంలోని కోటిరెడ్డి సర్కిల్‌లో ఆర్‌సీపీ చేస్తున్న ఉక్కు దీక్షలకు గురువారం ఆయన మద్దతు తెలిపి ప్రసంగించారు. విశాఖ ఉక్కు విస్తరణకు ప్రభుత్వాలు రూ.22వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయని అదే డబ్బుతో ఇక్కడ ఉక్కు పరిశ్రమ నిర్మిస్తే రాయలసీమ అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పర్యటనకు వచ్చి ఉక్కుపై ప్రకటన చేయకపోవడం బాధాకరమన్నారు.

జన్మభూమి వల్ల ఒరిగిందేమీ లేదు

కడప వైఎస్ఆర్ సర్కిల్: జన్మభూమి– మాఊరు కార్యక్రమం వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఆర్‌సీపీ నగర కార్యదర్శి మగ్బూల్ బాషా పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలు ఇంటి స్థలాల కోసం, పెన్షన్ల కోసం గత జన్మభూమి నుంచి దరఖాస్తు చేసుకుంటున్నా ఇంతవరకు అధికారులు పరిష్కరించిన దాఖలాలు లేవన్నారు. ఎన్నో ఏళ్లుగా పక్కా గృహాల కోసం ఎదురు చూస్తున్న ప్రజలకు ఈ జన్మభూమిలో కూడ నిరాశే ఎదురైందన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను జన్మభూమిలో పరిష్కరం అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.

నిందితులపై చర్యలేవీ?

కడప వైఎస్ఆర్ సర్కిల్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డీజీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని ఆర్‌సీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఇంటర్ విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన అధ్యాపకుడు, లైబ్రేరియన్‌పై చర్యలు తీసుకోకుండా ఉండడం దారుణమన్నారు. గత బుధవారం బాధిత విద్యార్థిని, ఆమె తల్లి ఓ శుభకార్యంలో ఉండగా పోలీసులు రాత్రి 10.30 గంటల సమయంలో విచారణ ఉందని తీసుకెళ్లడం సరికాదన్నారు. లైంగిక దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా బాధితురాలిని ఇబ్బందులకు గురిచేయడం హేయనీయమైన చర్య అన్నారు. ఆర్‌సీపీ నాయకులు శంకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయీ బ్రెయిలీ జయంతి

కడప కల్చరల్: అంధుల లిపి నిర్మాత లూయీ బ్రెయిలీ జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అగాడిలోని ఏపీ వలంటరీ ఆర్గనైజేషన్ ఫర్ పీపుల్స్ రిలీఫ్ సంస్థలో ప్రధాన కార్యదర్శి ఎస్.కమాల్‌బాషా ఆధ్వర్యంలో తొలుత బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్థానిక కార్పొరేటర్ జాకీరుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొని అంధులకు బ్రెయిల్ చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన సంస్థ అభివృద్ధికి రూ. 6 వేల నగదుతోపాటు నాలుగు ప్యాకెట్ల బియ్యాన్ని కూడా అందజేశారు. సంస్థ సభ్యులు గోపాల్, కిశోర్, ఖాజా వలీ, వెంకటరెడ్డి, నాగయ్య, రసూల్, నాగార్జున పాల్గొన్నారు.

ఆర్తీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. కడప నగరంలోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో స్థానిక ఆర్తీ–విజయ్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు పక్షాన లూయీ బ్రెయిలీ జయంతిని నిర్వహించారు. ఆర్తీ ట్రస్టు నిర్వహిస్తున్న సంస్కృతి ఇంగ్లీషు మీడియం స్కూలు విద్యార్థులు అంధులు ఎలా విద్యాభ్యాసం చేస్తారో అడిగి తెలుసుకున్నారు. ఆర్తీ స్కూలు విద్యార్థులు, ప్రిన్సిపాల్ న్యాన్సీ, అంధుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగయ్య పాల్గొన్నారు.



ఏపీ వలంటరీ ఆర్గనైజేషన్ ఫర్ పీపుల్స్ రిలీఫ్ సంస్థకు చెక్కును అందజేస్తున్న జాకీరుద్దీన్

What can you say about their slope?



యార్లగడ్డ వనరాజు
స్కూల్ అసిస్టెంట్,
ప్రభుత్వ ఉన్నత పాఠశాల




CO-ORDINATE GEOMETRY

Section Formula


The coordinates of the point P(x, y) which divides the line segment joining the points A (x_1, y_1) and B (x_2, y_2) internally in the ratio $m_1 : m_2$ are:

$$\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

- This is known as the section formula.
- If the ratio in which P divides AB is k : 1 then the coordinates of the point P are $\left(\frac{kx_2+x_1}{k+1}, \frac{ky_2+y_1}{k+1}\right)$
- The coordinates of mid point P of the line segment joining the points A(x_1, y_1) and B (x_2, y_2) are: $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$
- The coordinates of centroid of triangle ABC with vertices A(x_1, y_1), B(x_2, y_2) and C(x_3, y_3) are $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$
- The point of concurrence of medians of a triangle is called its centroid.
- Centroid divides each median in the ratio 2 : 1.
- The points which divide a line segment into 3 equal parts are said to be the trisectional points.
- If P and Q be the points of trisecion of AB line segment then AP = PQ = QB.



- If P, Q are the points of trisection of AB line segment, then P divides AB in the ratio 1:2 and Q divides AB in the ratio 2:1.
- Area of a triangle = ½ (Base × Height)
- Area of ΔABC with vertices A (x_1, y_1), B (x_2, y_2) and C (x_3, y_3) is the numerical value of expression $=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$
- Area of ΔAOB with vertices A(x_1, y_1), B (x_2, y_2) and O (0, 0) is the numerical value of the expression $=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$
- If the vertices of triangle O(0, 0), A (a, 0) and B (0, b) then the area of ΔOAB $=\frac{1}{2}|ab|$
- Area of quadrilateral ABCD = Area of ΔABC + Area of ΔACD



Heron's Formula

- If a, b, c are three sides of ΔABC then the area of ΔABC =

$$=\sqrt{s(s-a)(s-b)(s-c)} \quad \text{where } s=\frac{a+b+c}{2}$$

Slope:

- If a straight line makes the angle θ with X-axis then the slope of that straight line is m = tanθ.
- Slope of the line passing through the points (x_1, y_1) and (x_2, y_2) is $m=\frac{y_2-y_1}{x_2-x_1}$
- Slope of X-axis is '0'
- Slope of Y-axis is not defined.

Model Problems

1. Find the coordinates of the point which divides the join of (–1,7), (4,–3) in the ratio 2 : 3.

Sol: Given points (–1, 7), (4, –3)
given ratio 2 : 3 = $m_1 : m_2$
Let P(x, y) be the required point
Using the section formula

$$P(x, y)=\left(\frac{m_1x_2+m_2x_1}{m_1+m_2}, \frac{m_1y_2+m_2y_1}{m_1+m_2}\right)$$

$$\Rightarrow\left(\frac{2(4)+3(-1)}{2+3}, \frac{2(-3)+3(7)}{2+3}\right)$$

$$\Rightarrow\left(\frac{8-3}{5}, \frac{-6+21}{5}\right)\Rightarrow\left(\frac{5}{5}, \frac{15}{5}\right)\Rightarrow(1,3)$$

2. If A and B are (–2, –2) and (2, –4) respectively. Find the coordinates of P such that $AP=\frac{3}{7}AB$, P lies on the segment AB.

A. We have $AP=\frac{3}{7}AB \Rightarrow \frac{AP}{AB}=\frac{3}{7}$

$\frac{AP}{AP+PB}=\frac{3}{7}$ (∵ AB= AP+AB)

7AP = 3(AP+PB) ⇒ 7AP–3AP = 3PB

$\Rightarrow 4AP = 3PB \Rightarrow \frac{AP}{PB}=\frac{3}{4}$

So P divides AB in the ratio = 3 : 4
A= (–2, –2); B = (2, –4)
∴ Coordinates of P are

$$\left(\frac{3(2)+4(-2)}{3+4}, \frac{3(-4)+4(-2)}{3+4}\right)$$

$$P(x,y)=\left(\frac{6-8}{7}, \frac{-12-8}{7}\right)\Rightarrow\left(\frac{-2}{7}, \frac{-20}{7}\right)$$

3. If the mid point of the line segment joining $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2), then find x, y.

A. Midpoint of the line segment joining A (x_1, y_1), B (x_2, y_2) is $\left(\frac{x_1+x_2}{2}, \frac{y_1+y_2}{2}\right)$

Given that midpoint of $A\left(\frac{x}{2}, \frac{y+1}{2}\right)$ and B (x+1, y–3) is C (5, –2)

$$\therefore (5,-2)=\left(\frac{\frac{x}{2}+x+1}{2}, \frac{\frac{y+1}{2}+y-3}{2}\right)$$

$$\Rightarrow\frac{\frac{x}{2}+x+1}{2}=5\Rightarrow\frac{x+2x+2}{4}=5$$

⇒ 3x+2 = 20 ⇒ x = 6

$$\frac{\frac{y+1}{2}+y-3}{2}=-2\Rightarrow\frac{y+1+2y-6}{4}=-2$$

⇒ 3y–5 = –8 ⇒ 3y = –8+5 ⇒ y = –1.

4. The points (2, 3), (x, y), (3, –2) are vertices of a triangle. If the centroid of the triangle is origin, then find (x, y).

A. Centroid of (x_1, y_1), (x_2, y_2) and (x_3, y_3) = $\left(\frac{x_1+x_2+x_3}{3}, \frac{y_1+y_2+y_3}{3}\right)$

Given that centroid of (2, 3), (x, y), (3, –2) is (0, 0)

i.e. $(0,0)=\left(\frac{2+x+3}{3}, \frac{3+y-2}{3}\right)$

$(0,0)=\left(\frac{5+x}{3}, \frac{y+1}{3}\right)\Rightarrow\frac{5+x}{3}=0\Rightarrow x=-5$

$\frac{y+1}{3}=0\Rightarrow y=-1$ ∴ (x, y) = (–5, –1)

5. If the points A (6, 1), B (8, 2), C (9, 4) and D(p, 3) are the vertices of a parallelogram, taken in order find the value of p.

A. We know that diagonals of parallelogram bisect each other.
Given A (6, 1), B (8, 2), C (9, 4), D (p, 3)
So, the coordinates of the midpoint of AC = Coordinates of the midpoint of BD.

i.e. $\left(\frac{6+9}{2}, \frac{1+4}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{2+3}{2}\right)$

$\Rightarrow\left(\frac{15}{2}, \frac{5}{2}\right)=\left(\frac{8+p}{2}, \frac{5}{2}\right)\Rightarrow\frac{8+p}{2}=\frac{15}{2}$

⇒ p = 15 – 8 = 7 ∴ p = 7

7. Find the slope of the line joining the two points A (–1.4, –3.7) and B (–2.4, 1.3)

A. Given points A (–1.4, –3.7), B (–2.4, 1.3)
slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{(1.3)-(-3.7)}{-2.4-(-1.4)}$$

$$=\frac{1.3+3.7}{-2.4+1.4}=-5$$

8. Justify that the line $\overline{AB}$ line segment formed by(–2,8), (–2,–2) is parallel to Y–axis. What can you say about their slope? Why?

A. Slope of AB =

$$\frac{y_2-y_1}{x_2-x_1}=\frac{-2-8}{(-2)-(-2)}=\frac{-10}{0}=$$

underfined.

∴The slope of AB cannot defined, because the line segment $\overline{AB}$ is parallel to Y–axis.

6. Find the area of the triangle whose vertices are (0, 0), (3, 0) and (0, 2).

A. Area of triangle

$$=\frac{1}{2}|x_1(y_2-y_3)+x_2(y_3-y_1)+x_3(y_1-y_2)|$$

$$=\frac{1}{2}|0(0-2)+3(2-0)+0(0-0)|$$

$=\frac{1}{2}|6|$ = 3 sq.units

Note: Area of the triangle whose vertices are(0,0), (x_1,y_1), (x_2,y_2) is:

$$=\frac{1}{2}|x_1y_2-x_2y_1|$$

9. If x–2y +k = 0 is a median of the triangle whose vertices are at points A (–1, 3), B (0, 4) and C (–5, 2), find the value of K.

A. The coordinates of the centroid G of ΔABC $\left(\frac{(-1)+0+(-5)}{3}, \frac{3+4+2}{3}\right)=(-2,3)$

Since G lies on the median x–2y + k = 0,
⇒ Coordinates of G satisfy its equation
∴ – 2– 2(3) + k = 0 ⇒ k = 8.

10. Determine x so that 2 is the slope of the line through P (2, 5) and Q (x, 3)

A. Given points P (2, 5) and Q (x, 3)
Slope of $\overline{PQ}$ is 2

i.e. $2=\frac{y_2-y_1}{x_2-x_1}\Rightarrow 2=\frac{3-5}{x-2}\Rightarrow 2=\frac{-2}{x-2}$

⇒ – 2 = 2(x–2) ⇒2x = 2 ⇒ x = 1.

11. The coordinates of one end point of a diameter of a circle are (4, –1) and the coordinates of the centre of the circle are (1, –3). Find the other end point.

A. Let AB be a diameter of the circle having its centre at C (1,–3) such that the coordinates of one end A are (4, –1)
Let the coordinates of other end be B (x, y) since C is the mid point of AB.

∴The coordinates of C are $\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)$

But, the coordinates of C are given to be (1, –3)

$\therefore\left(\frac{x+4}{2}, \frac{y-1}{2}\right)=(1,-3)\Rightarrow\frac{x+4}{2}=1$

$\Rightarrow\frac{x+4}{2}=1\Rightarrow x+4=2\Rightarrow x=-2$

$\Rightarrow\frac{y-1}{2}=-3\Rightarrow y=-5$

∴Other end point of daimeter is (–2, –5)

‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?



జి. శ్రీనివాస్
స్కూల్ అసిస్టెంట్, బయోసైన్స్, జెడ్‌పీహెచ్‌ఎస్.

డీఎస్సీ బయాలజీ ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. జంతు రాజ్యంలో మొదటి త్రిస్తరిత(Triploblastic) జీవులు ఏ వర్గానికి చెందినవి?
   1) అనెలిడ
   2) మొలస్కా 3) ప్లాటీహెల్మింథిస్
   4) ఆర్థ్రోపొడ
2. జంతు రాజ్యంలో మొదటి నిజ శరీర కుహర జీవులు ఏవి?
   1) ప్లాటీహెల్మింథిస్ 2) నెమటోడ
   3) అనెలిడ 4) పొరిఫెర
3. ద్విపార్శ్వ సౌష్టవం మొదటిసారిగా ఏ వర్గపు జీవుల్లో కనిపించింది?
   1) గుండ్రటి పురుగులు
   2) బద్దె పురుగులు 3) వానపాములు
   4) కీటకాలు
4. నాలుగు రాజ్యాల వర్గీకరణను ప్రతిపాదించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) హెకెల్ 2) విట్టేకర్
   3) కోప్‌లాండ్ 4) లిన్నియస్
5. కింది వాటిలో విట్టేకర్ వర్గీకరణలో ఉండి, కోప్‌లాండ్ వర్గీకరణలో లేని రాజ్యం ఏది?
   1) ప్రొటిస్టా 2) ఎనిమేలియా
   3) ఫంజి 4) మొనీరా
6. కింది వాటిలో హెకెల్ తన వర్గీకరణలో లిన్నియస్ ప్రతిపాదించిన రెండు రాజ్యాలకు దేన్ని కలిపాడు?
   1) ఫంజి 2) మొనీరా
   3) ప్రొటిస్టా 4) ప్లాంటే
7. ‘ద్వినామీకరణం’లో మొదటి పదం దేన్ని సూచిస్తుంది?
   1) ప్రజాతి 2) జాతి
   3) ఉపజాతి 4) కుటుంబం
8. ‘జాతి’ అనే పదాన్ని తొలిసారిగా వర్ణించిన శాస్త్రవేత్త ఎవరు?
   1) లిన్నియస్ 2) హెకెల్
   3) జాన్‌రే 4) హుకర్
9. పరాశురుడు భూచర మొక్కలను ఏ లక్షణం ఆధారంగా వర్గీకరించాడు?
   1) ఆయుర్వేద గుణం
   2) పుష్ప లక్షణం 3) ఆవాసం
   4) ఏదీకాదు
10. వర్గీకరణ అంతస్తులో పెద్దది ఏది?
    1) రాజ్యం 2) వర్గం
    3) కుటుంబం 4) రంగం
11. కింది వాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అతి పురాతనమైనవి?
    1) ప్రొటిస్టా 2) ఫంజి
    3) మొనీరా 4) ప్లాంటే
12. ఏక కణ నిజకేంద్రక జీవుల రాజ్యం ఏది?
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) మెటాఫైటా 4) మెటాజోవా
13. ఏక కణ కేంద్రక పూర్వ జీవుల రాజ్యం ఏది?
    1) మొనీరా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) ఎనిమేలియా
14. ఫంజి రాజ్యానికి సంబంధించి కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
    1) అన్నీ బహుకణ జీవులు
    2) ఎక్కువ బహుకణ జీవులు, కొన్ని ఏకకణ జీవులు
    3) ఎక్కువ శాతం సిద్ధబీజాలను ఉత్పత్తి చేస్తాయి
    4) పైవన్నీ సరైనవే
15. జంతు రాజ్యంలో మొదటిసారిగా సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ ఏ జీవుల్లో కనిపించింది?
    1) మొలస్కా 2) ఆర్థ్రోపొడ
    3) అనెలిడ 4) పొరిఫెరా
16. వివృత రక్త ప్రసరణ మొదటిసారిగా ఏ జీవుల్లో కనిపించింది?
    1) ఇఖైనోడర్మట
    2) మొలస్కా 3) అనెలిడ
    4) ఆర్థ్రోపొడ
17. కింది వాటిలో ఏ జీవుల్లో మొదటిసారిగా తల, వక్షం, ఉదరం అనే భాగాలు కనిపించాయి?
    1) అనెలిడ 2) మొలస్కా
    3) ఆర్థ్రోపొడ 4) ఇఖైనోడర్మట
18. కింది వాటిలో ఏ వర్గం జీవులు మంచి నీటిలో, భూమి మీద నివసించలేవు?
    1) అనెలిడ 2) ఇఖైనోడర్మట
    3) మొలస్కా 4) ఆర్థ్రోపొడ
19. నవీన జీవుల కంటే పురాతనమైన జీవులు..?
    1) సరళమైనవి 2) సంక్లిష్టమైనవి
    3) చెప్పలేం 4) అభివృద్ధి చెందినవి
20. ‘ద్వినామీకరణం’ను ఏ సంవత్సరంలో ప్రతిపాదించారు?
    1) 1856 2) 1758
    3) 1859 4) 1885
21. పట్టుపరుగు గుడ్లను సూక్ష్మజీవులు పాడు చేస్తాయని కనుగొని, వాటిని నిర్మూలించే పద్ధతిని కూడా కనిపెట్టిన శాస్త్రవేత్త? *(DSC - 2004)*
    1) లూయిస్ పాశ్చర్
    2) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
    3) ఆచార్య మహేశ్వరి
    4) టి.ఎస్. వెంకట్రామన్
22. ‘ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ షుగర్‌కేన్ రీసెర్చ్’ అనే సంస్థ ఏ నగరంలో ఉంది? *(DSC-2004)*
    1) నాగ్‌పూర్ 2) పుణె
    3) లక్నో 4) కటక్
23. పిండోత్పత్తి శాస్త్రానికి నాంది పలికిన శాస్త్రవేత్త?
    1) అరిస్టాటిల్ 2) లూయిస్ పాశ్చర్
    3) విలియమ్ హార్వే
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
24. భూమి మీద ఉన్న మొక్కలు, జంతువుల విస్తరణను తెలిపే జీవశాస్త్ర శాఖ ఏది?
    1) జంతు భౌగోళిక శాస్త్రం
    2) జంతు భూ విజ్ఞాన శాస్త్రం
    3) ఆర్నిథాలజీ 4) ఫైకాలజీ
25. ‘ఫాదర్ ఆఫ్ ఇండియన్ ఫైకాలజీ’ అని ఎవరిని పేర్కొంటారు?
    1) వెంకట్రామన్ 2) స్వామినాథన్
    3) అయ్యంగార్ 4) బీర్బల్ సహానీ
26. కింది వాటిలో పెంటా వాలెంట్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు తోడ్పడదు?
    1) ధనుర్వాతం
    2) హెపటైటిస్ 3) కోరింత దగ్గు
    4) టైఫాయిడ్
27. **MMR (Measles, Mumps, and Rubella)** వ్యాక్సిన్ ఏ వ్యాధి నివారణకు ఉపయోగిస్తారు?
    1) బాక్టీరియల్ 2) వైరల్
    3) 1, 2 4) ఫంగల్
28. విద్యార్థి.. జీవశాస్త్రం చదవడం ద్వారా దోమల వల్ల ఏయే వ్యాధులు వ్యాపిస్తాయని తెలుసుకున్నాడు?
    ఎ) మలేరియా బి) బోదకాలు
    సి) డెంగ్యూ డి) మెదడువాపు
    1) ఎ, బి 2) ఎ, సి, డి
    3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి
29. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల సూక్ష్మజీవులు ఏ పరిస్థితుల్లో మనుగడ సాగించలేవని విద్యార్థి అర్థం చేసుకుంటాడు?
    1) అతి శీతల 2) అతి ఉష్ణ
    3) సాధారణ 4) 1, 2
30. మార్షల్, వారెన్ కింది వాటిలో దేనిపై పరిశోధనలు జరిపారు?
    1) కలరా బాక్టీరియా
    2) క్షయ బాక్టీరియా
    3) అల్సర్ బాక్టీరియా
    4) ప్లేగు బాక్టీరియా
31. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ నోబెల్ బహుమతిని కింది వారిలో ఎవరితో కలిసి పంచుకున్నారు?
    1) విల్కిన్‌సన్, మేయర్
    2) ఫ్లోరి, చైన్ 3) హర్వే, ఫలాడే
    4) మాల్ఫిజీ, హార్వే
32. నెఫ్రాన్ నిర్మాణాన్ని అంతర్నిర్మాణ శాస్త్రంలో చదివితే, మూత్రం ఏర్పడే విధానాన్ని గురించి ఏ శాస్త్రంలో చదవాలి?
    1) సూక్ష్మ అంతర్నిర్మాణ శాస్త్రం
    2) శరీర ధర్మ శాస్త్రం
    3) అణుజీవ శాస్త్రం
    4) జీవరసాయన శాస్త్రం
33. కింది వాటిలో లక్నోలో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    1) NBRI(National Botanical Research Institute), IARI(Indian Agricultural Research Institute)
    2) CICR(Central Institute for Cotton Research), CRRI(Central Rice Research Institute)
    3) NBRI, IISR(Indian Institute of Sugarcane Research)
    4) IARI, IISR
34. కింది వాటిలో హైదరాబాద్‌లో ఉన్న జాతీయ పరిశోధనా సంస్థలు ఏవి?
    ఎ) NIN(National Institute of Nutrition)
    బి) NIO(National Institute of Oceanography)
    సి) ICRISAT(International Crops Research Institute for the Semi-Arid Tropics)
    డి) NIV(National Institute of Virology)
    1) ఎ, డి 2) బి, సి
    3) బి, డి 4) ఎ, సి
35. కింది వాటిలో ద్వినామీకరణంలో దేన్ని తిరిగి ఉపయోగించవచ్చు?
    1) కుటుంబం 2) ప్రజాతి
    3) జాతి 4) తరగతి
36. కింది వాటిలో ‘జాతి’కి సంబంధించి సరికాని వాక్యం ఏది?
    1) అంతర ప్రజననం జరుపుకొనే జీవుల సమూహం
    2) గతిశీలమైంది 3) స్థిరమైంది
    4) ఒకే కేంద్రక నిర్మాణాన్ని కలిగి ఉండే జీవుల సమూహం
37. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) ఎడ్వర్డ్ జెన్నర్ b) లూయిస్ పాశ్చర్
    c) ఎల్లాప్రగడ సుబ్బారావు
    d) జోనస్ సాల్క్
    ఆవిష్కరణ
    i) టెట్రాసైక్లిన్ ii) రేబిస్ వ్యాక్సిన్
    iii) పోలియో వ్యాక్సిన్
    iv) మశూచి వ్యాక్సిన్
    1) a-ii, b-iii, c-iv, d-i
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
38. కేంద్రకాన్ని ‘సైటో బ్లాస్ట్’ అంటారని ఊహించిన వారెవరు?
    1) రాబర్ట్ బ్రౌన్ 2) ష్లీడన్
    3) గాల్జీ 4) అరిస్టాటిల్
39. ‘అనాటమీ ఆఫ్ ప్లాంట్స్’ గ్రంథ రచయిత?
    1) నెమేమియా గ్రూ
    2) రాబర్ట్ బ్రౌన్ 3) ష్వాన్
    4) స్టీఫెన్ హేల్స్
40. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) సర్ రొనాల్డ్ రాస్
    b) వాట్సన్, క్రిక్
    c) అలెగ్జాండర్ ఫ్లెమింగ్
    d) హరగోవింద్ ఖొరానా
    నోబెల్ బహుమతి పొందిన సంవత్సరం
    i) 1902 ii) 1968
    iii) 1945 iv) 1962
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-iv, b-iii, c-i, d-ii
    4) a-iii, b-ii, c-i, d-iv
41. జతపరచండి.
    శాస్త్రవేత్త
    a) డార్విన్
    b) చార్లెస్ లయెల్ c) మాల్థస్
    d) రుడాల్ఫ్ విర్కోవ్
    గ్రంథం
    i) అమ్నిస్ సెల్యూలా డే సెల్యులే
    ii) ఆరిజిన్ ఆఫ్ స్పీసిస్
    iii) ప్రిన్సిపుల్స్ ఆఫ్ జియాలజీ
    iv) ఆన్ ది ప్రిన్సిపుల్స్ ఆఫ్ పాపులేషన్
    1) a-i, b-iv c-iii, d-ii
    2) a-iv, b-ii, c-i, d-iii
    3) a-ii, b-iii, c-iv, d-i
    4) a-iii, b-ii, c-i, d-iv
42. జోనాస్ సాల్క్, అల్బర్ట్ సాబిన్ అనే శాస్త్రవేత్తలు ఏ వ్యాధి నివారణకు కృషి చేశారు?
    1) కేన్సర్ 2) టైఫాయిడ్
    3) పోలియో 4) డెంగ్యూ
43. జీవ పరిణామానికి ఉపయోగపడే, భూమి మీద వదిలిన గతించిన జీవుల అవశేష నిదర్శనాలు? *(TET - 2011)*
    1) ఇంధనాలు
    2) ఎముకలు 3) పాదముద్రలు
    4) శిలాజాలు
44. వృక్షాల ఫలదీకరణను పరీక్ష నాళికల్లో జరిపే పద్ధతిని కనుగొన్న భారతీయ శాస్త్రవేత్త? *(DSC- 2008)*
    1) పంచానన్ మహేశ్వరి
    2) టి.ఎస్. వెంకట్రామన్
    3) బీర్బల్ సహానీ
    4) ఎం.ఎస్. స్వామినాథన్
45. జంతు కణాలకు కణకవచం ఉండదని కనుగొన్న వారెవరు? *(DSC- 2008)*
    1) రుడాల్ఫ్ విర్కోవ్
    2) థియొడర్ ష్వాన్
    3) లివెన్ హుక్ 4) లూయిస్ పాశ్చర్
46. ఒక శాస్త్రవేత్త తన పరిశోధనల కోసం **HCl** లాంటి ఆమ్ల మాధ్యమంలో కూడా నివసించగలిగే ఏకకణ జీవులను కనుగొన్నాడు. అవి ఏ రాజ్యానికి చెందినవి? *(TET- 2011)*
    1) ప్రొటిస్టా 2) మొనీరా
    3) ప్లాంటె 4) ఫంజి
47. పృష్ఠవంశం లేకుండా ఉండి అనేక వ్యాధులను వ్యాప్తి చేసే జంతువులు ఎక్కువగా ఏ వర్గానికి చెందుతాయి? *(TET- 2011)*
    1) మమ్మేలియా
    2) ఆర్థ్రోపొడ 3) ప్రోటోజోవా
    4) నెమటోడ
48. జీవశాస్త్ర పరిశీలనలో శాస్త్రీయ విధానాన్ని అవలంబించిన వారెవరు? *(DSC- 2006)*
    1) సర్ రోనాల్డ్ రాస్
    2) లూయిస్ పాశ్చర్ 3) అరిస్టాటిల్
    4) ఆంటోనీ వాన్ లివెన్ హుక్
49. ‘మున్‌జెల్లి’ ఏ వర్గానికి చెందింది? *(DSC- 2004)*
    1) పొరిఫెర 2) టినోఫొర
    3) ఇఖైనోడర్మట 4) నెమటోడ
50. ‘స్లైమ్‌మోల్డ్స్’ ఏ రాజ్యానికి చెందినవి? *(DSC- 2004)*
    1) ఎనిమేలియా 2) ప్రొటిస్టా
    3) ఫంజి 4) మొనీరా

సమాధానాలు

1) 3	2) 3	3) 2	4) 3	5) 3
6) 3	7) 1	8) 3	9) 2	10) 4
11) 3	12) 1	13) 1	14) 1	15) 3
16) 4	17) 3	18) 2	19) 1	20) 2
21) 1	22) 3	23) 1	24) 1	25) 3
26) 4	27) 3	28) 4	29) 4	30) 3
31) 2	32) 2	33) 3	34) 4	35) 3
36) 3	37) 2	38) 2	39) 1	40) 1
41) 3	42) 3	43) 4	44) 1	45) 2
46) 2	47) 2	48) 3	49) 2	50) 3



నాన్నా చెప్పవా

నీటిలో వేస్తే పేలే పదార్థాలు కూడా ఉంటాయా?



నీరు అన్ని రకాల మంటల్ని ఆర్పగల్గుతుందని చాలామంది అనుకుంటుంటారు. అలాగే నీటిలో ఏ పదార్థమూ మండదని కూడా భావిస్తుంటారు. కాని, ఇవి రెండూ నిజాలు కాదు.

నీటికి సంబంధించిన ఒక చిత్రమైన విషయమేమిటంటే ప్రతినీటి అణువు (H_2o)...ఒక ఆక్సిజన్, రెండు హైడ్రోజన్ పరమాణువులతో కలిసి రూపొందుతుంది. ఈ రెండు పదా ర్థాలూ వాయురూపంలో ఉన్నప్పుడు (విడివిడిగా) ఒకటి భగ్గున మండే స్వభావాన్ని (హైడ్రోజన్), మరొకటి భగ్గున మండించే స్వభావాన్ని చూపిస్తాయి. కాని, ఇవి రెండూ కలిసి నీటి అణువులుగా రూపొందినప్పుడు మాత్రం అలాంటి ధర్మాన్ని చూపించవు సరికదా, వివిధ రకాల మంటలను ఆర్పేందుకు కూడా ఉపయోగపడతాయి. మంటలను ఆర్పడం కోసం మనం వుపయోగించే నీరు ఆ మంటల నుంచి వేడిని లేక ఉష్ణశక్తిని గ్రహించి నీటి ఆవిరిగా మారిపోతుంది. దీని వల్ల మంటలు చల్లారి తగ్గుముఖం పడతాయి.

పెట్రోలు, కిరోసిన్ లాంటి కొన్ని పదార్థాలు నీటిలో ఉన్నప్పటికీ మండుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి పదార్థాలు నీటిలో కలవకుండా, దానిపై తేలుతూ ఉండ టం వల్లనే ఇలాంటిది సాధ్యమవుతుంది. ఇకపోతే సోడియం, పొటాషియం, రుబీడియం, క్యాసియం వంటి కొన్ని క్షారలోహాలు నీటితో చాలా వేగంగా రసాయనిక చర్య జరుపుతాయి. దాని ఫలితంగా అలాంటి పదార్థాలను నీటిలో వేయగానే పేలుడు సంభవిస్తుంది. అందుకే, ఇలాంటిది జరగకుండా చూసేందుకై సోడియం, పొటాషియం లాంటి పదార్థాలని ఏదైనా తైలంలో భద్రపరుస్తారు.


అంకెలు కలిపితే రంగులు వేస్తే





ఈ రెండు బొమ్మల మధ్య 5 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.





→ నుండి లోపలికి వెళ్లి → నుండి బయటకు రావాలి. దారి కనుక్కోండి.

మీకు తెలుసా?

సూర్యునికన్న మిగతా గ్రహాలు బాగా చిన్నవా?




ప్రస్తుతం మనం నివసిస్తున్న మన సౌరమండలానికి సంబంధించిన చాలా చాలా ఆశ్చర్యం కలిగించే అంశాలలో ఒకటేమిటంటే..... ఇందులో ఉన్న గ్రహాలు, ఉపగ్రహాలు, ఆస్టరాయిడ్లు (గ్రహశకలాలు), తోకచుక్కలు, నక్షత్ర ధూళి, ఇంకా ఇతర ఖగోళ పదార్థాలు–వీటన్నిటి ద్రవ్యరాశి కలిపి మొత్తం సౌర మండలం ద్రవ్యరాశిలో 1 శాతం కూడా లేదు. చాలా ఆశ్చర్యంగా అన్పిస్తుంది కదూ? అయినా ఇది నిజం.


సౌర మండలంలోని మొత్తం ఖగోళ నిర్మాణాల ద్రవ్యరాశిలో 99.86 శాతం కేవలం ఒక్క సూర్యుడిలోనే వుంది. అందుకే సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి కొన్ని వేల కిలోమీటర్ల దాకా తన ప్రభావాన్ని చూపించగల్గుతోంది. మొత్తానికి మిగిలిన 0.14 శాతం ద్రవ్యరాశి మాత్రమే మిగిలిన అన్ని ఖగోళ పదార్థాలకు పంచబడింది.

సౌరమండలంలో సూర్యుడి ద్రవ్యరాశి పోగా మిగిలిన దాంట్లో మళ్లీ 71 శాతం ఒక్క గురుగ్రహంలోను, 21 శాతం ఒక్క శని గ్రహంలోనూ వుంది. అంటే సూర్యుణ్ణి పక్కన పెట్టగా మిగిలిన దాంట్లో 92 శాతాన్ని ఈ రెండు గ్రహాలే కైవసం చేసుకున్నాయన్న మాట. ఇదిపోగా మిగిలిన 8 శాతం ద్రవ్యరాశి...ఇతర గ్రహాలు, ఉపగ్రహాలు, తోకచుక్కలు, క్యూపర్‌బెల్ట్ వస్తువులు తదితర అన్ని ఖగోళ నిర్మాణాలకు పంచబడిందన్నమాట! బుధుడు, కుజుడు – ఈ రెండు గ్రహాల్లో ఉన్న పదార్థం కేవలం 0.1 శాతం మాత్రమే. భూమి ద్రవ్యరాశి దీనికి మరో 6 రెట్లు ఎక్కువ (0.6 శాతం). ఈ లెక్కన మన గ్రహాలు, ఉపగ్రహాలు వంటి వాటిని సూర్యుడితో పోలిస్తే అవి ఎంత చిన్నగా వుంటాయో, వాటిలో ఎంత తక్కువ పదార్థం వుంటుందో మీరే ఊహించుకోవచ్చు.

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



పూరించండి





పైన కొన్ని బాక్స్‌లు, వాటి కింద కొన్ని బొమ్మలున్నాయి. ప్రతి బొమ్మ ఇంగ్లీషు పేరును మొదటి అక్షరంతో పజిల్‌ను పూర్తిచేయండి. పూర్తయ్యాక వచ్చే పదం మనకు ఎడమవైపున కనిపించే బొమ్మ ఇంగ్లీష్ పదం అవుతుంది. ట్రై చేయండి చూద్దాం!


మున్సిపల్ స్టేడియంలో పరుగులు తీస్తున్న అభ్యర్థులు

జవాన్‌గా ఎంపికై దేశానికి సేవ చేసేందుకు యువత ఉరకలేస్తూ.. లేడి కూనల్లా పరుగులు తీస్తున్నారు. పరుగుపందెంలో సత్తాచాటుతున్నారు. నగరంలో నిర్వహిస్తున్న ఆర్మీ అభ్యర్థుల ఎంపికలు రెండవరోజైన గురువారం కొనసాగాయి. చిత్తూరు, వైఎస్సార్ జిల్లాలకు చెందిన అభ్యర్థులు పాల్గొన్నారు. ఉదయం 4 గంటల నుంచి ఎంపికల ప్రక్రియను ఆర్మీ అధికారులు చేపట్టారు. 5,082 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 522 మంది గైర్హాజరయ్యారు. ఉదయం ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ శివారెడ్డి, యువజన సర్వీసులశాఖ, స్టెప్ సీఈఓ టి.మమత, జిల్లా సైనిక సంక్షేమశాఖాధికారి రామచంద్రారెడ్డి ఎంపికల ప్రక్రియను పరిశీలించారు. అభ్యర్థుల ఎత్తు, బరువు వివరాలను నమోదు చేసుకుని లాంగ్ జంప్, రన్నింగ్, పులప్స్ నిర్వహించారు. ఎంపికైన వారికి ఫిబ్రవరి 14, 15 తేదీల్లో గుంటూరులో శారీరక వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం కర్నూలు, నెల్లూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఎంపికలు నిర్వహించనున్నారు. -కడప కల్చరల్

ఉరకలేస్తూ.. పరుగులుతీస్తూ..!


అభ్యర్థులకు నంబరింగ్ చేస్తున్న ఆర్మీ అధికారి


జిగ్‌జాగ్ నడక


క్యూలో నిల్చున్న అభ్యర్థులు


మున్సిపల్ మైదానంలో జరుగుతున్న ఆర్మీ ఎంపికల్లో అభ్యర్థుల పరుగుపందెం

8న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ

వేంపల్లె: వేంపల్లె జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 8వ తేదీ నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ టోర్నీలో పాల్గొనే క్రీడాకారులు రూ.600లు ఎంట్రీ ఫీజు చెల్లించి జట్టు పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. గెలిచిన జట్టుకు రూ.20,116, రన్నరప్‌కు రూ10,116, మూడవ బహుమతి రూ.5,116 అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 9849427964, 9885493954 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

వెటరన్ క్రికెట్ పోటీల్లో కడప జట్టు హవా


మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందుకుంటున్న భరత్

కడప స్పోర్ట్స్: గోవా రాష్ట్రంలో నిర్వహిస్తున్న వాస్కో వెటరన్ క్రికెట్ పోటీల్లో ఏపీ నుంచి ప్రాతినిథ్యం వహించిన కడప జట్టు సత్తాచాటింది. వాస్కో క్రికెట్ మైదానంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో గురువారం నిర్వహించిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన గోవా రాష్ట్రానికి చెందిన పాండా వెటరన్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 114 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కడప బౌలర్లు భరత్‌రెడ్డి 5 వికెట్లు తీసి గోవా బ్యాట్స్‌మన్‌ను కుప్పకూల్చాడు. ఈయనకు జతగా అశ్విన్ 2 వికెట్లు, రమేష్ 2 వికెట్‌లు తీశారు. అనంతరం బరిలోకి దిగిన కడప మాస్టర్స్ జట్టు బ్యాటింగ్‌కు దిగింది. 15 ఓవర్లలోనే 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసి విజయం సాధించింది. జట్టులోని శ్రీకాంత్ 37 పరుగులు, రమేష్ 35 పరుగులు, మునికుమార్‌రెడ్డి 15 పరుగులు, మహేంద్ర 13 పరుగులు చేశారు. దీంతో కడప జట్టు ఘనవిజయం సాధించింది. జట్టులో 5 వికెట్లు తీసిన కడప బౌలర్లు భరత్‌రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.


టోర్నమెంట్‌లో గెలుపొందిన కడప జట్టు

ఉక్కు పరిశ్రమకు వెంటనే శంకుస్థాపన చేయాలి

- విభజన చట్టం హామీలు నెరవేర్చాలి
- కేంద్ర ఉక్కుశాఖ మంత్రి బీరేంద్రసింగ్‌ను కలిసిన ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


కేంద్ర మంత్రి బీరేంద్రసింగ్‌తో చర్చిస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

కడప అగ్రికల్చర్: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం–2014 మేరకు వైఎస్సార్ జిల్లాలో ఉక్కు పరిశ్రమకు వెంటనే శంకుస్థాపన చేయాలని కేంద్ర ఉక్కు పరిశ్రమశాఖ మంత్రి బీరేంద్రసింగ్‌ని కలిసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలో మంత్రిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఏపీ పునర్విభజన చట్టం–2014లోని షెడ్యూల్ 13 ప్రకారం కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ విషయమై పలుమార్లు లేఖలు రాశానని, స్వయంగా కలిసి విన్నవించానని గుర్తు చేశారు. అయితే ఇంత వరకు ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. రాష్ట్రం ఏర్పాటై నాలుగేళ్లు గడిచినా ఇప్పటికీ విభజన హామీలు నెరవేరకపోవడం బాధగా ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటుపై 2016 అక్టోబరు 19న ఏర్పాటుచేసిన టాస్క్‌ఫోర్స్ కమిటీ గతేడాది మార్చి 9వ తేదీ చివరి సమావేశం నిర్వహించిందన్నారు.

జిల్లాలో ఉక్కు పరిశ్రమ లాభదాయకం:
వైజాగ్‌స్టీల్ ప్లాంటు స్థాయిలో కడపలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని కోరారు. వైఎస్సార్, అనంతపురం, కర్నూలు జిల్లాల్లో ఓరన్ ఓర్ నిక్షేపాలు ఎక్కువగా ఉన్నాయని, కడపలో స్టీల్ ప్లాంటు ఏర్పాటు వల్ల లాభదాయకమని వివరించారు. సీమాంధ్రుల మనోభావాలను, అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రాయలసీమ ప్రజల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం జిల్లా ప్రజలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతున్నాయని వీటినన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఉక్కు ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేయాలని విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఎంపీకి హామీ ఇచ్చారు.

9న వైవీయూ హాకీ జట్టుకు ఎంపికలు

వైవీయూ : ఈనెల 9వ తేదీ వైవీయూ హాకీ పురుషుల క్రీడా జట్టుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు వైవీయూ క్రీడాబోర్డు కార్యదర్శి డా. కె. రామసుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దక్షిణ మండల అంతర విశ్వవిద్యాలయ టోర్నమెంట్‌లో పాల్గొనే వైవీయూ జట్టుకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఒరిజినల్ సర్టిఫికెట్స్, స్టడీ సర్టిఫికెట్‌తో ఎంపికలకు హాజరుకావాలని కోరారు.

వైవీయూ క్రికెట్ టీం కెప్టెన్‌గా భరద్వాజ్



ప్రొద్దుటూరు కల్చరల్: విజయనగరం జిల్లాలో నిర్వహిస్తున్న దక్షిణ భారత విశ్వవిద్యాలయాల టోర్నమెంట్‌లో పాల్గొంటున్న యోగివేమన యూనివర్సిటీ క్రికెట్ టీం కెప్టెన్‌గా భరద్వాజ్ వ్యవహరించనున్నారు. ఈయన స్థానిక వైఎస్సార్ ఇంజినీరింగ్ కాలేజ్ ఆఫ్ యోగివేమన యూనివర్సిటీలో బీటెక్ ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. భరద్వాజ్ గతంలో సౌత్ ఇండియా చాంపియన్‌షిప్ అండర్ 14, ఆల్ ఇండియా విజయ్ మర్చంట్ ట్రోఫీ అండర్ 16, కుచ్ బీహారి ట్రోఫీ అండర్ 19, ఆంధ్రప్రదేశ్ అండర్ 23 టోర్నమెంట్‌ల్లో పాల్గొన్నాడు.

ఆశీర్వచనం



కర్రేవాండ్లపల్లెలో వేదపండితుల ఆశీర్వచనాలు

• అల్లాహ్..



ముస్లిం మత పెద్దలతో ప్రార్థన

• దీవెనలు



జగనన్నకు ఆశీర్వచనాలు

కొండంత భరోసా



కొత్తపల్లెలో నవరత్నాలను వివరిస్తూ..

హాయ్ అన్నా



అన్నతో కరచాలనం చేయాలని..



ఆరోగ్యం జాగ్రత్త : తాతతో మనవడు



ఏమైందమ్మా : కష్టాలు తెలుసుకుంటూ..



నేనున్నా : ఆప్యాయంగా పలకరిస్తూ..



అధైర్యపడొద్దు : పెద్దూరులో ఓదార్పు



అవ్వా..! పింఛనొస్తోందా? : ఊటుపల్లె వద్ద..



ఆత్మీయ స్పర్శ: ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ..

నవ వసంతం



ప్రజా సంకల్పం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం పెద్దూరులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంట నడుస్తున్న అభిమానులు



అనుబంధం
కర్రేవాండ్లపల్లె సమీపంలో జగనన్నతో చెల్లెమ్మలు

బిడ్డల చదువు గురించి చీకూచింతా అక్కర్లేదు.. చదువు భారం నాదే..
చెల్లెమ్మ ముఖంలో సంతోషం

బియ్యం గింజలకూ చాలని పింఛను మొత్తాన్ని పెంచి వృద్ధాప్యంలో ఆసరా ఇస్తా.
మనుమడి మాటతో అవ్వ గుండెలో ఆనందం

ఖరీఫ్ వస్తుందంటే సాగు పెట్టుబడికి రుణమెవరిస్తారని బెంగ పడక్కర్లేదు.. ముందుగానే ఇందుకవసరమైన సొమ్ము చెల్లిస్తాం..
జననేత హామీతో అన్నదాత మోమున దరహాసం

కంట్రిబ్యూషనరీ పెన్షన్ స్కీం రద్దు చేస్తాం. ఉద్యోగ విరమణ తర్వాత ధైర్యంగా బతకవచ్చు.. *ఉద్యోగులందరిలో చిగురించిన కొత్త ఆశ*

చిత్తూరులో సహకార పాలడెయిరీని అధికారంలోకి రాగానే తెరిపిస్తాం *పాడిరైతుల్లో..సంస్థ కార్మికుల బతుకుల్లో పాలు పొంగించే కబురు*

ప్రజా సంకల్పయాత్రలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో అన్ని వర్గాలూ తమ గోడును వెళ్లబోసుకుంటున్నాయి. వారందర్నీ ఊరడిస్తూ జగనన్న చెబుతున్న మాటలు ఆశలు నింపుతున్నాయి. ఆనందాన్ని పంచుతున్నాయి. పాదయాత్ర గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో కొనసాగింది.

• నీవెంటే



పెద్దూరులో జననేతతో కలసి నడుస్తున్న ముస్లిం

• కోలాహలం



పుంగనూరు నియోజకవర్గం కర్రేవాండ్లపల్లెలో 'సంకల్పానికి' ఆత్మీయ స్వాగతం

దివ్యమైన ఊరట



దివ్యాంగుడికి భరోసా ఇస్తున్న జననేత


Praja Sankalpa Yaatra

హెల్త్ కార్డు చెల్లడంలేదన్నా..



'అయ్యా..! నా భర్త రఘు, నేను కలికిరి టమాట మార్కెట్‌లో దినసరి కూలీలుగా పనిచేస్తున్నాం. మాకు ముగ్గురు కుమార్తెలు. ఆఖరి బిడ్డ సంధ్య డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతూ అనారోగ్యానికి గురైంది. చెన్నైకి తీసుకెళ్లాం. లివర్ సంబంధిత వ్యాధి ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. బతికున్నంత కాలం మందులు వాడాలని చెప్పారు. ఇప్పటికే నాలుగు లక్షల దాకా అప్పుచేసి ఖర్చుచేశాం. ఎన్టీఆర్ హెల్త్ కార్డు ఉన్నా చెల్లకుండా పోయింది' అంటూ కలికిరి మాదిగపల్లెకు చెందిన నిర్మల జగన్‌మోహన్ రెడ్డి ఎదుట కన్నీళ్లు పెట్టారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే అన్ని ఆపరేషన్లు ఆరోగ్యశ్రీకి వర్తించేలా చూస్తామని జననేత హామీ ఇచ్చారు. – పలమనేరు

మేము సైతం..



సంకల్పయాత్రకు విశేష ఆదరణ లభిస్తోంది. మహానేత కుటుంబంపై ఉన్న అభిమానం పలువురిని జగనన్న వెంట నడిపిస్తోంది. పుంగనూరు మున్సిపల్ కౌన్సిలర్ ఎస్ఎం నయాజ్ తన బుల్లెట్ వాహనానికి వైఎస్సార్‌సీపీ జెండా కట్టుకుని యాత్రలో పాల్గొంటున్నారు. జిల్లాలోకి పాదయాత్ర ప్రారంభమైనప్పటి నుంచి జననేత వెంటే ఉంటున్నట్టు ఆయన పేర్కొన్నారు. – పలమనేరు

సంకల్ప దారిలో..




ప్రజాసంకల్పయాత్ర దారిపొడవునా వైఎస్సార్‌సీపీ పతాకాలు రెపరెపలాడాయి. సదుం మండల సరిహద్దు నుంచి కిలోమీటరు పొడవున మహిళలు పార్టీ పతాకాలతో రోడ్డుకిరువైపులా నడిచిరావడం కన్పించింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సదుం మండల సరిహద్దులోకి రాగానే పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు జననేతకు ఘన స్వాగతం పలికారు. – బి.కొత్తకోట

ఎలా బతికేదయ్యా?

తిరుమల, తిరుపతి దేవస్థానాల్లో తాత్కాలిక, అవుట్ సోర్సింగ్ పద్ధతిన వందలాది మంది సంభావన ఉద్యోగులు దినసరి వేతనాలతో పనిచేస్తున్నారు. 25 ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. ప్రస్తుతం నెలకు రూ.10 వేలు ఇస్తున్నారు. కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఉద్యోగ భద్రత లేదు. మాకు న్యాయం జరిగేలా చూడాలి' అంటూ పలువురు అర్చకులు ఆవేదన వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గం కలికిరి సమీపంలో పాదయాత్రగా వస్తున్న జననేతతో తమ గోడు వెళ్లబోసుకున్నారు. – పలమనేరు

'గుండె'నిండా ప్రేమతో..





'రైతు కుటుంబంలో పుట్టా. నేల తల్లినే నమ్ముకున్నా. వర్షాలు లేక పంటలు పండలేదు. తీవ్ర అవస్థలు పడ్డాం. అలాంటి సమయంలోనే నా గుండెకు జబ్బు చేసింది. లక్షల రూపాయలు పెట్టి వైద్యం చేయించుకునే స్థోమత లేక ప్రాణంపై ఆశలు వదులుకున్నా. మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ కొండంత అండనిచ్చింది. ఒక్క పైసా ఖర్చుకాకుండానే ప్రాణాలు నిలబెట్టింది. రాజన్న బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రగా వస్తున్నాడని తెలిసి ఆయన అభిమానులకు దాహం తీర్చాలని అనుకున్నా. 2009 వాటర్ బాటిళ్లను నా భార్య అమరావతితో కలిసి పంపిణీ చేస్తున్నా'నని కురబలకోట మండలం కొత్తపల్లెకి చెందిన రవీంద్రారెడ్డి తెలిపారు. – తిరుపతి మంగళం